# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 26, డిసెంబర్ 2025 | 16 పేజీలు




## ఘనంగా క్రిస్మస్ సంబురాలు

తెల్లవారు జాము నుంచే భక్తుల ప్రత్యేక ప్రార్థనలు

వివరాలు లోపలి పేజీల్లో



# భారీ.. ఎన్‌కౌంటర్

## ఆరుగురు మావోయిస్టుల హతం

### మృతుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ నేత పాక హనుమంతు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ఉత్తర భారతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో పాటు విప్లవ పార్టీలను కుకటివేళ్ళతో 2026 మార్చి 31 నాటికి ఏరివేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదేశాలు ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా, ఝార్ఖండ్, మహరాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో 2024 జనవరి 01 నుండి ఆపరేషన్ ఖగార్ పేరుతో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు నిత్యం ఎక్కడో ఒక చోట ఎన్‌కౌంటర్లు, లొంగుబాట్లతో మావోయిస్టు పార్టీ ఉద్యమం రోజురోజుకు వెనకడుగు వేస్తుంది. అందులో భాగంగానే గురువారం ఉదయం కేంద్ర పోలీస్ భద్రతా బలగాలకు మావోయిస్టులకు ఆంధ్ర, ఒరిస్సా బార్డర్ (ఏవోబి)లోని కందమాల్ దండకారణ్యంలో భద్రతా బలగాలకు, మావోయి స్టులకు గంటపాటు జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు కేంద్ర హోంశాఖ అధికారులతో పాటు ఒరిస్సా పోలీస్ అధికారులు వెల్లడించారు.

మృతి చెందిన వారిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన నల్లగొండ జిల్లావాసి మావోయిస్టు కేంద్ర కమిటీ నేత పాక హనుమంతు (అలియాస్ గణేష్, అలియాస్ ఉయుకే) కాల్పుల్లో మృతి చెందినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. నల్లగొండ జిల్లా చుండూర్ గ్రామానికి చెందిన పాక హనుమంతు డిగ్రీ చదువుతుండగా అర్ధంతరంగా వదిలేసి అప్పటి పీపుల్స్ సిద్ధాంతాలకు ఆకర్షితుడై ఉద్యమంలోకి వెళ్లిపోయినట్లు పోలీస్ అధికారులు పేర్కొంటున్నారు. మావోయిస్టు పార్టీలో అంచలంచెలుగా ఎదిగి గత 40 సంవత్సరాలుగా ఉద్యమంలో చురుకుగా పనిచేస్తూ

2 లో..



మాఘ అమావాస్య నుంచి మాఘ అమావాస్య జాతర వరకు సాగుతున్న పనులు

## జాతరొచ్చినా..

# పనుల జాడేది..?

- ఆలయంలో అభివృద్ధి పనుల పర్యవేక్షణ పై అధికారుల శీత కన్ను
- అసౌకర్యాల తో భక్తుల ఇక్కట్లు
- ఈ జాతరకైనా పనులు పూర్తయ్యేనా
- ఆలయ ప్రాంగణంలో పనిచేయని సీసీ కెమెరాలు



2 లో..



2 లో..

# జోరుగా యాసంగి వరి నాట్లు

**వర్షాలు సమృద్ధిగా పడడమే కారణం**

**వరి నాట్ల లో వలస కార్మికులు..**

ప్రభాతవార్త కోనరావుపేట మండలంలో యాసంగి వ్యవసాయ పనులు ముమ్మ రంగా సాగుతున్నాయి. కొందరు రైతులు ట్రాక్టర్లతో దున్నుతూ పొలాలను నాట్లకు సిద్ధం చేస్తున్నారు. మరికొందరు జోరుగా వరినాట్ల పనిలో నిమగ్న మయ్యా రు. పెద్ద రైతులు ఇప్పటికే కొన్ని గ్రామాల్లో వరి నాట్లు వేయించారు. ఈ ఏడాది వర్షాలు సమృ ద్ధిగా కురువడంతో చెరువులు, కుంటల తోపాటు వ్యవ సాయ బావుల్లో భూగర్భజలాలు పెరిగాయి. గత సీజ న్లో 17 వేల ఎకరాల్లో సాగు చేస్తే, ఈ యాసంగిలో 18.500 ఎకరాలలో విస్తీర్ణలో వరి సాగయ్యే అవకా శాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.. వలస కూలీలతో

# ఎన్‌కౌంటర్

**(మొదటి పేజీ తరువాయి..)**

మావోయిస్టు ప్లాటూన్ దళాలను బలోపేతం చేయడంలో హనుమంతు ఘటికుడని అధికారులు పేర్కొన్నారు. చాలాకాలంగా ఏవోబి దండకారణ్యంలో ఒరిస్సా రాష్ట్ర బాధ్యుడిగా పనిచేస్తున్న పాక హనుమంతు ఎదురుకాల్పుల్లో మృతి చెందడంతో ఒరిస్సా రాష్ట్రంలో ఇక మావోయిస్టు కార్యకలాపాలకు పూర్తిగా తెరపడినట్లు అయిందని పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఒరిస్సాలో పాక హనుమంతు పై అక్కడి ప్రభుత్వం ఒక కోటి 10 లక్షల రివార్డు ప్రకటించింది. ఈ ఎదురుకాల్పుల్లో ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు చెందిన మరో 5గురు మావోయిస్టు నక్సల్స్ మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. మృతుల్లో మరికొంత మందిని గుర్తించవలసి ఉందని పోలీస్ అధికారులు పేర్కొంటున్నారు. మృతుల వద్ద నుండి ఒక ఏకే – 47 తుపాకీ, రివాల్వర్, మరో 4 ఆయుధాలు, వాకీటాకీలు, పేలుడు పదార్థాలు, పార్టీ సాహిత్యం, కిట్ బ్యాగ్ లు లభించినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. ఏవోబి సరిహద్దుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న పక్కా సమాచారంతోనే పోలీస్ బలగాలు ఆ ప్రాంత చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఎన్‌కౌంటర్ల పరంపర ఈలానే కొనసాగుతూ ఉంటే వచ్చే మార్చి 31 నాటికి దేశంలో నక్సల్స్ రహిత రాష్ట్రాలుగా, ఉత్తరభారతంలోని ఆరు రాష్ట్రాలు మిగిలి పోనున్నాయయా అనే అనుమానాలు కలుగుతు న్నాయి. ఏది ఏమైనాప్పటికి మావోయిస్టు పార్టీ మరో కేంద్ర అగ్రనేతను కోల్పోవడం ఆ పార్టీకి తీవ్ర నష్టమేనని ప్రజాసంఘాలు భావిస్తున్నాయి.

## జాతరొచ్చిన పనుల జాడేది..?

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త**

జాతర వచ్చినప్పుడే ఆలయ లో అభివృద్ధి పనులు, పనుల పై సమీక్షలు, భక్తుల సౌకర్యల కోసం అధికారులు చేసే హడావిడి తప్పా పనుల జాడ మాత్రం కనిపిస్తలేదు. గత ఏడాది మాఘా అమావాస్య జాతర కోసం ప్రారంభించిన పనులు, జాతర ముగియగానే నిలిపివేసి, తిరిగి జాతర వచ్చే సమయానికి అధికారులు, కాంట్రాక్టర్లు ప్రత్యక్షమయ్యారు. తిరిగి రెండు రోజుల పాటు కనిపించి, అధికార యంత్రాంగం మాయవుతున్న ప్రక్రియ కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో ప్రతి ఏటా చోటు చేసుకుంటుంది. వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం మామిడిపల్లి కోదండరామస్వామి ఆలయంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. వచ్చే ఏడాది జనవరి 18న నిర్వహించే మాఘ అమావాస్య జాతరకు ఇతర ప్రాంతాలు,జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు జాతరకు విచ్చేసి, స్వామివారిని దర్శించుకుంటారు. భక్తుల కొంగుబంగారంగా నిలిచిన స్వామివారిని దర్శించుకుని ముక్కులు సమర్పించుకుంటారు. ఆలయానికి సుమారు లక్ష వరకు భక్తులు ప్రతి మాఘ అమావాస్య జాతరకు విచ్చేస్తుంటారు. జాతర సమయంలో కనీస అవసరాలు తీర్చేందుకు ఆలయ అధికారులు ఏర్పాటు చేయడంలో ప్రతిఏటా విఫలమవుతున్నారు. శాశ్వత పనులు చేపట్టకపోవడంతో తాత్కాలికమైన పనులపై దృష్టి సారించగా, జాతర ముగియడంతోనే తిరిగి వాటిని తొలగిస్తున్నారు. అందులో భాగంగానే మంచినీటి సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన నాళాలను తిరిగి తీసుకపోవడంతో ఇతర సమయంలో ఆలయానికి విచ్చేసే భక్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గుట్ట పైకి ఘాటు రోడ్డు ఏర్పాటు చేసిన నిధులు మంజూరు చేసి, టెండర్ ప్రక్రియ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ గత మాఘమాస జాతరకు ముందు పనులు ప్రారంభించి తిరిగి జాతర అయిపోయిన వెంటనే పనులను నిలిపివేశారు. తిరిగి జాతర సమీక్ష సమావేశం నిర్వహించ సమయంలో తిరిగి కాంట్రాక్టర్ పండితులు చేసేందుకు ప్రత్యక్షం కావడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతర సన్నిధిలోని హడావుడి చేసి భక్తుల దుబ్బదులు గురి చేయడంపై అధికారుల తీరు కాంట్రా తీరిపై భక్తుల నుంచి జాతర సన్నిధిలోని హడావుడి చేసి భక్తుల దుబ్బదులు గురి చేయడంపై అధికారుల, కాంట్రా తీరిపై భక్తుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. కాంట్రాక్టరు ఇచ్చే మామూల్ల కోసం చూసే ఎదురు చూసే ఆలయ అధికారులు పనులు పర్యవేక్షణ చేయకపోవడంతోని ఆలయంలో పూర్తిగా నిలిచిపోయాయి. రెండు రోజుల క్రితం నిర్వహించిన జాతర సమీక్ష సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులు కాంట్రాక్టర్ పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

ఏడాదిగా ఆలయంలో పనులు చేయకపోవడంపై, చేయని పనులపై తన దృష్టికి తీసుకురాకపోవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు మరో మారు ఇలాంటి సంఘటనలు ఉన్నరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆలయంలో తాత్కాలిక పనులు కాకుండా శాశ్వత పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని భక్తులకు జాతర సమయంలో తాగునీటి సమస్య వసతి మరుగుదొడ్ల

నిర్మాణంలో ఎలాంటి నిరక్ష్యం చేసిన చర్యలు తప్పమన్నారు. ఇది ఏమైనా అధికారులు ఆలయం పై శీతకాల విధించడంతోనే అభివృద్ధి పనులు జరగడంలేదని భక్తులు స్థానికులు ఆరోపిస్తున్నారు.

## జోరుగా యాసంగి వరి నాట్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

పనులు.వరి నాట్లు వేసేందుకు కూలీల కొరత కూడా. తీవ్రంగానే ఉంది. దీంతో రైతులు ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చిన వలస కూలీలతో వరి నాట్లు వేయిస్తున్నారు. ఉత్తరప్రదేశ్తో పాటు, మహారాష్ట్ర పరి సర ప్రాంతాల నుంచి సుమారు 300 మందికి పైగా ఆడ, మగ కూలీలు కోనరావుపేట మండలంలోని వివిధ గ్రామాల్లో వరి నాట్లు వేయడానికి వచ్చారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో వలస కూలీలు నాట్లు వేస్తున్నరు ఉత్తరప్రదేశ్. మహారాష్ట్ర ల కు చెందిన యువకులు మహిళ లునివాసం ఉంటున్నారు. కాగా యాసంగి సీజన్లో ఒక్క పోస వరి నారు నెల రోజుల లోపే నాటు పెట్టాలి కానీ గ్రామాల్లో కూలీల కొరత తీవ్రంగా ఉండటంతో రైత లు వలస కూలీలను ఆశ్రయించి నాట్లు వేయిస్తు న్నారు.వలస కూలీలు 14 మంది ఒక బృందంగా ఏర్పడి రోజుకు 3 నుంచి 6 ఎకరాల వరకు నాట్లు వేస్తున్నారు. వీరు ఎకరానికి రూ.5,000 నుంచి రూ.5, 500ల వరకు రైతులు కూలీ చెల్లిస్తున్నారు. స్థానిక కూలీలు నాటు వేస్తే రూ. 5500 కూలీ తీసుకుంటున్నారు. కానీ నారు పంచివేయరని రైతులు తెలిపారు. వలస కూలీలు నారు పంచివేయడం వల్ల రైతుకు ఇద్దరు కూలీలు ఖర్చు రూ.1,600 మిగులుబాటు అవుతుందం టున్నారు. అంతేకాక సన్న, చిన్న కారు రైతులకుచెందిన వరి నాటు పని ఒక్క రోజుల్లోనే పూర్తవుతు న్నట్లు తెలిపారు. కానీ వలస కూలీలు నివాసం ఉన్న అడ్డ నుంచి తమ పొలాలకు కూలీలలను వాహనాల్లో తీసుకెళ్లే బాధ్యత రైతులదే.వలస కూలీలతో రైతుకు లాభమేవలస కూలీలతో రైతులకులాభమే. పొలంలో నారు పంచి వేసే పని తప్పుతుంది. దీంతో రైతుకు 2 వేల వరకు ఆదా అవు తుంది. ఈరోజు దున్నిన పొలంలో ఈ రోజే నాటు వేస్తున్నారు. వలస కూలీలతో సమయం కలిసి వస్తుంది. స్థానిక కూలీల కొరతతో చాలా ఇబ్బంది అవుతుంది. రైతులకు ఇతర రాష్ట్ర కూలీలతో నాట్లు త్వరగా పడుతున్నాయి

# ఖమ్మంలో ఉత్సాహంగా 2కే రన్

**ఖమ్మం డిసెంబర్ 25, ప్రభాతవార్త**

భారత రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసిన ధ్రువతార, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి 100వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ఖమ్మం లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని నగరంలో బిజెపి శ్రేణులు భారీ 2కే రన్ ర్యాలీని నిర్వహించారు. దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడి ఆశయాలను స్మరిస్తూ, యువతలో స్ఫూర్తిని నింపే లక్ష్యంతో సాగిన ఈ కార్యక్రమం నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంది.అటల్ బీహార్ వాజ్పేయి శతజ ఉత్సవ సమితి అధ్యక్షులు దిద్దుకూరు వెంకటేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం వేదికగా ప్రారంభమైన ఈ 2కే రన్ ర్యాలీ ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది. ఉదయాన్నే స్టేడియం వద్దకు చేరుకున్న వందలాది మంది యువకులు, విద్యార్థులు, రాజకీయ నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఆ ప్రాంతం కోలాహలంగా మారింది. వాజపేయి చిత్రపటాలతో, జాతీయ జెండాలతో అలంకరించిన ఈ ర్యాలీని ప్రముఖులు జెండా ఊపి ప్రారంభించారు. సర్దార్ పటేల్ స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ రన్ నగరంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ జిల్లా పరిషత్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు,తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, నల్గొండ జిల్లా ఇన్చార్జి మాజీ అధ్యక్షులు ఉదయ ప్రతాప్ తదితరులు వాజ్పేయి సేవలను గుర్తు చేశారు. అటల్ బిహారీ వాజపేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, ఆయన ఒక గొప్ప కవి, దార్శనికుడు, దేశ భక్తుడని కొనియాడారు.



## యేసుక్రీస్తు భోదనలు సర్వమానవాళికి ఆచరణీయం

**కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

**చర్చీలను సందర్శించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన నేతలు**

**కొత్తగూడెం, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

అహింసా, నీతి, సత్యం, ధర్మ గుణాలతో జీవించాలనే యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, అన్నారు. యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని గురువారం కొత్తగూడెం పట్టణం, పరిసర గ్రామాల్లోని పలు చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ కేకును కట్ చేసి క్రైస్తవ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని క్రైస్తవ కుటుంబాలనుద్దేశించి మాట్లాడారు. సర్వమతాలు మంచినే బోధిస్తాయని, అన్ని మతాల గమ్యం సమాజంలో శాంతిని నెలకొల్పడం, మానవ సంబంధాలను మెరుగుపర్చడమేనన్నారు. పండుగ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు పేదలకు తమవంతు సహకారం అందించి పండుగ ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయడం, కులమతాలకతీతంగా అందరికి చర్చీలకు ఆహ్వానించి మతసామరస్యాన్ని చాటడం అభినందనీయమని ఇలాంటి ఆచారాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని కోరారు. సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు దోహదపడుతున్న చర్చీల అభివృద్ధికి సహకరిస్తానని, చర్చీల పాస్టర్ల సంక్షేమకోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రకటించి అమలు చేయాలని సూచించారు. ఉత్సవాలకు ఆహ్వానించిన చర్చికమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. కూనంనేని వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు జి వీరస్వామి, దుర్గారాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, చర్చి కమిటీ సభ్యులు వున్నారు.

## యువతకు జాబ్ గ్యారెంటీతో ఉచిత స్కిల్ ట్రైనింగ్

**కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఎల్ఎస్సి (లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్), రెడింగ్టన్ ఫౌండేషన్ (సిఎల్ఈఈ) సహకారంతో జాబ్ గ్యారెంటీతో కూడిన ఉచిత స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా లాజిస్టిక్స్ రంగానికి చెందిన వివిధ విభాగాల్లో నైపుణ్య శిక్షణ అందించి, శిక్షణ పూర్తైన అనంతరం 100 శాతం ప్లేస్‌మెంట్‌తో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఎంపిక డ్రైవ్‌లో 29 మంది అభ్యర్థులను ఎంపిక చేయగా, మొత్తం 51 మంది యువతి, యువకులు శిక్షణకు హాజరయ్యారని తెలిపారు.

మరింత మందికి అవకాశం కల్పించేందుకు డిసెంబర్ 27వ తేదీ ఉదయం 10.30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మరో ప్రత్యేక ఎంపిక డ్రైవ్ నిర్వహించి అదనంగా 50 మంది యువతను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో వేర్‌హౌస్ స్టోర్ కీపర్, సప్లై చైన్ అసోసియేట్, ఎక్స్‌పోర్ట్–ఇంపోర్ట్ ఎగ్జిక్యూటివ్ వంటి కోర్సులు ఉండగా, 10వ తరగతి నుంచి గ్రాడ్యుయేషన్ అర్హత కలిగి 18 నుంచి 27 సంవత్సరాల వయస్సు ఉన్న యువతి, యువకులు అర్హులని తెలిపారు. శిక్షణ అనంతరం నెలకు 13,000 నుంచి 18,000 వరకు జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితమై స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ కలిగి ఉండటంతో పాటు భోజనం, వసతి సౌకర్యాలు కూడా ఉంటాయని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడి

**ముగ్గురు అదుపులో,పరారీలో నలుగురు పేకాట, కోడి**

**పందాలు ఆడితే కఠిన చర్యలు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి**

*దమ్మపేట రూరల్ డిసెంబర్ 25 ప్రభాతవార్త :*

పేకాట స్థావరం పై పోలీసులు దాడి చేసి కేసు నమోదు చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి వివరాలు తెలిపిన ప్రకారం మండల పరిధిలోని నాగుపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. మరో నలుగురు పరారీలో ఉన్నారని వారి వద్ద నుంచి రూ :4900 నగదు, 52 పేక ముక్కలు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్న మన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని జూదం ఆడిన, కోడిపందాలు నిర్వహించిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత మూడు సంవత్సరాలలో జూదంలో దొరికిన 80 మందిపై బైండోరు కేసులు నమోదు చేశామన్నారు. జూదం, కోడిపందాలు ఆడుతున్న వారి వివరాలు తెలిస్తే డయల్ 100 కానీ లేదా దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి 871 268 2065 నెంబర్ కి ఫోన్ చేసి తెలపాలన్నారు. తెలిపిన వారు వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. మండలంలోని గ్రామ ప్రజలు కోడిపందాలు, పేకాట ఆడకుండా పోలీసులకు సహకరించాలని కోరారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న తాటి

*దమ్మపేట రూరల్ డిసెంబర్ 25 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని అంకంపాలెం క్రిస్మస్ వేడుకల్లో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి



వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చర్చి ఫాదర్స్ తో కలిసి కేక్ కట్ చేశారు. వారిని ఉద్దేశించి తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రిస్మస్ అంటే ప్రేమ, శాంతి, సంతోషాలని నింపే పండగని క్రైస్తవులందరూ సంతోషాలు నడుమ ఈ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలన్నారు. అనంతరం చర్చి ఫాదర్స్ శాలువా తో తాటి వెంకటేశ్వర్లు ను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, పెనుబల్లి రమేష్, కారం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన దురంధరుడు మాజీ ప్రధాని వాజ్ పేయి

**ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకట్ నారాయణ**

*కామేపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:*

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయిసుపరిపాలన దురంధరుడని ఓబీసీ మో ర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంక ట్ నారాయణ,గిరిజన మోర్చా రాష్ట్ర నా యకులు భూక్య శ్రీను నాయక్ అన్నారు.వాజ్ పేయి జయంతిని జాతీయ సుప రిపాలన దినోత్సవంగా కామేపల్లి మండ లం ముచ్చర్ల,జాస్తిపల్లి గ్రామాల్లో గురువా రం ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా అటల్ బిహారీ వాజ్ పేయి సేవల ను కొనియాడుతూ వారి చిత్రపటానికి నివాళులర్పించారు.వాజ్ పేయి మహనీ యుడు అని పేర్కొన్నారు.నిత్య చైతన్య తేజో భాస్కరుడు అని కొనియాడారు.వారి ఆశయ సాధనకు కృషి చేయాలని కమ లం శ్రేణులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్ర మంలో సర్పంచ్ ధరావత్ నాగమణి, మండల నాయకులు రాయల రమణ,వెంకటేష్,చల్ల శ్రీరామ్, గోగుల నర్సి ంహారావు,సురేష్ నాయక్,మల్లెంపా టి బసవయ్య,గోపి,పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# తనికెళ్ళలో ఘనంగా వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు.

**భారీ బైక్ ర్యాలీ.. వాజ్‌పేయికి ఘన నివాళులు.**

**దేశాభివృద్ధిలో అటల్ జీ కృషి చిరస్మరణీయం.**

**బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.**

*కొణిజర్ల డిసెంబర్ 25 ప్రభాత వార్త:*

మండల పరిధిలో తనికెళ్ళ గ్రామంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను భారతీయ జనతా పార్టీ శ్రేణులు గురువారం అత్యంత ఘనంగా నిర్వహించాయి. మండల అధ్యక్షులు కవిడె మురళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికిబిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వాజ్‌పేయి చిత్రపటానికి




పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వాజ్‌పేయి శతజయంతిని ఘనంగా నిర్వహించాలని తీసుకున్న నిర్ణయానికి ప్రధానమంత్రి మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలను నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఒక్క సీటు కోసం విలువలను తాకట్టు పెట్టని వ్యక్తిత్వం వాజ్‌పేయిదని, ఆయన క్రమశిక్షణే నేడు బీజేపీని దేశంలోనే తిరుగులేని శక్తిగా మార్చిందని నాయకులు కొనియాడారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో చేపట్టిన రోడ్డు నిర్మాణాలు కేవలం వాహనాల కోసమే కాకుండా, దేశ ప్రజల హృదయాలను కలపడానికి దోహదపడ్డాయని వారు గుర్తు చేశారు. భారతీయ సంస్కృతిని, హిందూ ధర్మాన్ని కాపాడటంలో ఆయన చూపిన చొరవను కొనియాడుతూ, విదేశీ దాడుల నుండి మన సంప్రదాయాలను రక్షి ంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పిలుపునిచ్చారు. అనంతరం నెల్లూరి కోటేశ్వరరావు బైక్ ర్యాలీని ప్రారంభించక గ్రామంలోని అన్ని వీధిలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహి ంచారు. దారిపొడున నినాదాలు చేస్తూ కార్యకర్తలు ర్యాలీని ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బండారు నరేష్, ఉత్పత్తి మల్లికార్జున్, కవిడ రాంబాబు, యాస సత్యనారాయణ, పొట్లపల్లి నాగార్జున , రోంటే కృష్ణ, రోంటే మధు,పెద్దప్రోలు నాగేశ్వరావు, రోంటే ప్రసాద్, చెన్న ప్రసాద్, యాస రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి బిజెపి సీనియర్ నాయకులకు ఘన సన్మానం

**సేవలను ప్రశంసించి జ్ఞాపికలు అందజేసిన బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు**

*కామేపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులను గురువారంఆ పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకులు ఘనం గా సన్మానించారు.భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి సంద ర్భంగా ఖమ్మం నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.జ్ఞాపికలను కూడా అంద జేశారు.పార్టీ బలోపేతానికి,ఎన్నికల్లో విజయసాధనకు, కేంద్ర ప్రభుత్వ పథకాల ను ప్రజల్లోకి వారు తీసుకు వెళ్లడాన్ని గుర్తించి సన్మానించి వారి సేవలను ప్రశంసించడం జరిగింది.సన్మానం పొంది న వారిలో బిజెపి రాష్ట్ర నాయకులు అమి రినేని వెంకటేశ్వర్లు,పోలూరి రామచంద్ర య్య, భాగం రంగారావు, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు భూక్య శ్రీను నాయక్, మండల పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని భద్రయ్య,మల్లెంపాటి బసవ య్య తదితరులున్నారు.






# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన పురోహితులు

*మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త:*

కోరుట్ల పట్టణంలోని కేశవ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నితిన్ అను వ్యక్తికి అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఎనుగందుల ఉదయ్ కుమార్ ను గురువారం



సంప్రదించగా.. మెట్పల్లి పట్టణానికి చెందిన వంగళ మారుతి ఆచార్యకి సమాచారం తెలుపగ మారుతి వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.వంగళ మారుతి ఆచార్య ఒక ప్రక్క పురోహిత్యం చేస్తూ మరో ప్రక్క సామాజిక సేవలో ముందుండి ఏ సమయంలో అయిన ఎక్కడైనా రక్తం, ప్లేట్లెట్స్ అవసరం అయితే వెంటనే స్పందించి రక్తదానం చేస్తూ ఉంటారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన మారుతి ఆచార్యను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# గుర్తు తెలియని వాహనం డీకొని ఇరువురికి గాయాలు

*రుద్రంగి ప్రభాత వార్త:*




గుర్తు తెలియని వాహనం డీకొని ఇరువురికి తీవ్ర గాయలపాలైన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు, భాదితులు తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి మండల కేంద్రానికి చెందిన అల్లూరి వనిత (36) స్కూటిపై నేవూరి పల్లెకు చెందిన రాములు అనే వ్యక్తిని(65) అనే వ్యక్తి ఎక్స్ ఎల్ పై వెళ్తుండగా ఎల్లమ్మ వద్ద గుర్తు తెలియని వాహనం రెండు బైకులను డీకొట్టి వెళ్ళిపోయినట్లు తెలిపారు. ప్రమాద స్థలానికి చేరుకున్న స్థానికులు 108 కి ఫోన్ చేయగా హుటాహుటిన అంబులెన్సు లో భాదితులను ఏరియ ఆసుపత్రికి తరలించనట్లు తెలిపారు.

# మల్లాయిగూడెంలో రహదారి గుంతలు పూడ్చివేత

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మల్లాయిగూడెం గ్రామ పంచాయతీలో సర్పంచ్ సంగం వెంకటమ్మ దుర్గారావు ఆధ్వర్యంలో రోడ్లకు ఏర్పడిన గుంతలను గురువారం పూడ్చారు. పంచాయతీలో వర్షాలకు రోడ్లపై గుంతలు పడి రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్న క్రమంలో సర్పంచ్ గ్రావెల్ తోలించి గుంతలను పూడిపించారు. త్వరలో పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాల్లో అవసరమైన మేరకు సిసి రోడ్లు వేయిస్తామని అప్పటివరకూ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



# అక్రెడిటేషన్స్ కొత్త జీ.ఓను సవరించాలి

**27న జగిత్యాల జిల్లా**

**కలెక్టరేట్ ముందు ఆందోళన**

కోరుట్ల, ప్రభాతవార్త :



రెండేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు నూతన అక్రెడిటేషన్స్ జారీ చేయడం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన జీ.ఓ నెంబర్ 252 లోపభూయిష్టంగా ఉందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ, ట్నెజు జిల్లా అధ్యక్షులు దొమ్మాటి అంజు గౌడ్ అన్నారు. కోరుట్లలో గురువారం వారు మీడియా సమావేశం మాట్లాడుతూ జర్నలిస్టుల కనీస హక్కు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, జర్నలిస్టుల మధ్య విభేదాలు తెచ్చే విధంగా కొత్త జీ.ఓ ఉందన్నారు. తెలంగాణ కోసమేతెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో పని చేసి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అందరి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చుకునేందుకు అప్పటి మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 23 వేల మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్స్ కార్డ్స్ లు సాధించారన్నారు. డెస్క్ జర్నలిస్టులను గుర్తించి అందరికీ కార్డులివ్వగా 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతూ రెండు రాష్ట్రాల్లో ఉండే ఒక సంఘం వ్యతిరేకించిందని, నేడు వాళ్ళ యూనియన్ కు చెందిన జాతీయ నాయకుడే మీడియా అకాడమీ చైర్మన్ ఉండటంతో ఇప్పుడు డెస్క్ జర్నలిస్టులను వేరు చేసి వాళ్ళ పంతాన్ని నెగ్గించుకున్నారని అన్నారు. మీడియా అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు పేరిట రెండు కార్డులు తెచ్చి గందరగోళం సృష్టించారని, ఏ కార్డు వల్ల ఏ ప్రయోజనం జరుగుతుందో జీవోలో విశదీకరించలేదని, జర్నలిస్టులనే వాళ్లకు అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలు ఉండాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడి సీఎం గా కేసీఆర్ తీసుకొచ్చిన జి.ఓ 239 ప్రకారం నాటి చైర్మన్ అల్లం నారాయణ కేబుల్ ఛానెల్ లకు రాష్ట్ర స్థాయిలో 12, జిల్లా స్థాయిలో నాలుగు అక్రెడిటేషన్స్ ఇవ్వగా ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కేబుల్ ఛానల్ పై కక్ష కట్టినట్లు రాష్ట్ర స్థాయిలో ఒక్క కార్డు ఇవ్వకుండా జీవో తేవడం వెనుక మర్మం ఏమిటో అర్థం కావటం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రికి ప్రస్తుతం మీడియా అకాడమీ తో పాటు, ఆయన కొనసాగుతున్న సంఘం వారు తప్పుడు సమాచారం ఇవ్వడం ఇలాంటి జీవో వచ్చి ఉంటుంద ని తాము భావిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలోని మెజార్టీ జర్నలిస్టులు వ్యతిరేకించే ఈ జీవో ను పునః పరిశీలించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు అందేలా జీఓ సవరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న జగిత్యాల జిల్లా కేన్ద్రలోని కలెక్టర్ కార్యాలయాల ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## కోరుట్ల వార్త



## మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ జన్మదిన వేడుకలు

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ భీమారం మండల యువజన విభాగం నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి తుల ఉమ చేసిన ప్రజాసేవలను ప్రశంసించారు. జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, ప్రజల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆమె కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. భవిష్యత్తులో కూడా పార్టీకి మరింత సేవలందించాలని ఆకాంక్షి ంచారు. మండల నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ 21 వ వార్డులో సయ్యద్ ఖదీర్ హజ్గిరి లు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, ఇంటి యజమాని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నెరవేరని పేద మధ్యతరగతి ప్రజల కల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని, ప్రొసిడింగ్ పత్రాలను తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణం ఏ విధంగా జరుగుతే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కేపీఎస్ 6 అక్షన్ నిర్వహణ

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో కేపీఎస్ 6 అక్షన్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ కోరుట్ల యువకులను ప్రోత్సహించడానికి కోసం కేపీఎల్ సీజన్ 7,8 నిర్వహణ కోసం తమవంతు ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు. ఇదే రీతిలో ఖోఖో, వాలీబాల్ క్రీడలకు సైతం తమ ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ గౌడ్, నయీమ్, వాసిమ్, లక్షీ ్మనారాయణ, నిర్వాహకులు బాలరాజు, మోయిజ్, షబ్బీర్, మోసిన్, అక్షయ్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు

## శివాలయానికి రూ. 5 లక్షల విరాళం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో రూ.3 కోట్ల వ్యయంత నిర్మించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి అయ్యప్ప దీక్షాపరులు, అయ్యప్ప దేవాలయ ప్రచార కార్యదర్శి చలిగంటి వినోద్ కుమార్పావని దంపతులు వారి మాతృశ్రీ చలిగంటి రత్నస్వర్గీయ వెంకటి జ్ఞాపకార్థం ..రూ.5 లక్షల 11వేల 116 లు విరాళం ప్రకటించి, 10 వేలు నగదు అందజేశారు. శివాలయ నిర్మాణంలో మీరు తమవంతు సహకారం అందించి పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని మిమ్మల్ని ప్రత్యేకంగా కోరుతున్నాము. ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, నిర్వహణ కమిటీ సభ్యులు, అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి వేడుకలు

కథలాపూర్ ప్రభాతవార్త



కథలాపూర్ మండల కేంద్రం లోగురువారం మండల బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ. వాజపేయి జనసంఘ్ కార్యకర్తగా, స్వయంసేవకునిగా, ఉత్తమ పార్లమెంటే రియన్ గా, ప్రధానిగా దేశానికి, బీజేపీ కి చేసిన సేవలను కొనియాడారు. 1942లో భారత స్వాతంత్రోద్యమంలో పాల్గొని జైలుకెళ్లారన్నారు. ఆనాడు నెహ్రూ పార్లమెంటులో వాజపేయి వాగ్ధాటిని చూసి ముగ్ధుడై భావి భారత ప్రధాని అవుతాడని జోస్యం చెప్పారన్నారు. 1980లో అద్వానీతో కలిసి క్రమశిక్షణ గల సిద్ధాంతాలతో భారతీయ జనతా పార్టీని స్థాపించారన్నారు. ప్రధానిగా దేశీయ ఆర్థిక, రక్షణ రంగాల్లో మౌలిక సంస్కరణలు చేపట్టారని, అందుకే ఆయన జన్మదినం సందర్భంగా సుపరిపాలన దినోత్సవంగా జరుపుతున్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయాలను యువత, నాయకులు ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, మాజీ మండల్ అధ్యక్షులు కంటే సత్యనారాయణ ,సర్పంచ్ మల్యాల రమేష్, బద్రి సత్యం, కాసోజి ప్రతాప్ ,గాంధారి శ్రీనివాస్, కథలాపూర్ మహేష్, దండిక లింగం, మహేష్, శాంతారాం, ప్రసాద్, సునీల్, అనిల్, ప్రసాద్, కిషోర్, సాయి, శేఖర్, వినోద్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్నెగూడెం గ్రామంలో భక్తిశ్రద్ధలతో సామూహిక అయ్యప్ప పడిపూజ

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో అయ్యప్ప స్వామి సామూహిక పడిపూజ భక్తి వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పల్లగుట్టపై అయ్యప్ప ఆలయం నిర్మాణంలో ఉండడంతో గత ఐదు సంవత్సరాలుగా పల్లగుట్ట పై ఈ పూజను నిర్వహించడం ఆనవాయితీగా మారింది. అయ్యప్ప స్వామి మాల వేసుకున్న స్వాములు 41 రోజుల పాటు కఠిన నియమ నిష్టలతో దీక్షలు చేపడుతూ మణికంఠుడిని ఆరాధిస్తున్నారు. దీక్షలో భాగంగా కటిక నేలపై పడుకోవడం, చల్లని నీటితో స్నానం చేయడం, పాదరక్షలు ధరించకపోవడం, నల్లని దుస్తులను మాత్రమే ధరించడం, ఏకభుక్తం వంటి నియమాలను భక్తి శ్రద్ధలతో పాటిస్తున్నారు. గ్రామం లోని దీక్ష స్వాములు ఇంటి వద్ద లేదా సమూహాలుగా పూజలు నిర్వహించడం అందరికీ సాధ్యంకాకపోవడంతో అయ్యప్ప దీక్షాదారులు అందరు ఒకచోట చేరి సామూహిక పడిపూజ నిర్వహిస్తుంటారు. గూడెం గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమాచార్యులు ఆధ్వర్యంలో పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పరిసర గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అయ్యప్ప దీక్షాదారులు, భక్తులు, మాతలు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి అన్నారు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణ వివేకానంద మినీ స్టేడియంలో జగిత్యాల జిల్లా ఫోటోగ్రాఫర్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 ముగింపు కార్యక్రమానికి హాజరై గెలుపొందిన విజేతలకు చెక్కు తో పాటు, బహుమతులు ప్రధానం చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటమి సహజం.నేటి బిజి జీవన విధానం లో క్రీడలు మానసిక ఉల్లాసం,ప్రశాంత ను చేకూరుస్తాయి.ఫోటో గ్రాఫర్ వారి బిజి జీవన శైలి లో క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి,ఐక్యతగా ఉండి సంఘం బలోపేతానికి కృషి చేయటం అందరికీ ఆదర్శం.ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ కు అన్ని రకాలుగా మద్దతుగా ఉంటానని అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో నాయకులు ఆడువాళ లక్ష్మణ్, బాల ముకుందం ,రూరల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కట్ట రాజేందర్, లావుడ్యా సురేందర్ నాయక్, చిక్రం మారుతి,శ్రీనివాసరావు, గంగాధర్,హరీష్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గంగారావును పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ తెలంగాణ దిన పత్రిక రిపోర్టర్ పురాణం సురేష్ తండ్రి పురాణం గంగారం (అర్ ఎం పి) గారికి కిడ్నీ సంబంధిత శస్త్ర చికిత్స కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట కూతురు రాజేష్ డిష్ జగన్ కొలగని సత్యం ములాసపు మహేష్ ఏనుగుల రాజు కుసరి రాజు, కుసరి రవి జున్ను మారుతి చిరంజీవి గంగాధర్ తదితరులు ఉన్నారు.

## మాజీ జడ్పీటీసీ సభ్యున్ని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సీనియర్ నాయకులు బుగ్గరం మండలం మాజీ జడ్పీటీసీ సభ్యులు భాదినేని రాజేందర్ తండ్రి రాజమల్లు మరణించగా వారి కుటుంబ సభ్యులను స్వగ్రామం గోపులాపూర్ గ్రామం లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట నాయకులు నక్కల రవీందర్ రెడ్డి రౌతు గంగాధర్ బద్దం జగన్ మోహన్ రెడ్డి కొలగాని సత్యం ములాసపు మహేష్ కోనాపూర్ మాజీ పాక్స్ చైర్మన్ మల్లారెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు.



# రత్నకుమారి మరణంతో గంధంపల్లిలో విషాదచాయలు

-రత్నకుమారి భౌతికకాయాన్ని మెడికల్ కాలేజికి అందజేత

-వెనిగళ్ల ఇటి పేరు.. సేవలకు మారుపేరు

బయ్యారం,డిసెంబర్25,ప్రభాతవార్త:

హైద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజిలో విద్యనభ్యసించి అదే కళాశాలలో బయో కెమెస్ట్రి ప్రొఫెసర్ సుదీర్ఘకాలం సేవలందించిన గుత్తా రత్నకుమారి(78) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. గుత్తా రత్నకుమారి ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి గ్రామానికి చెందినవారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న వెనిగళ్ల కుటుంబాలు అంటే సేవా కార్యక్రమాలు మన కంటిముందు దర్శనమిస్తాయి. ప్రస్తుతం మరణంలో కూడా తన సేవలను ఆపని గుత్తా రత్నకుమారి స్వగ్రామం గంధంపల్లి వెనిగళ్లవారి ఆడపడుచు. 1947లో గంధంపల్లిలో జన్మించిన ఆమె ఇక్కడే చదువుకొని ఈ పాఠశాలలో చదివిన మొట్టమొదటి మహిళా డాక్టర్ అయ్యారు. ఈమె తమ్ముడు డాక్టర్ వెనిగళ్ల జగన్మోహన్‌రావు ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రముఖ డాక్టర్‌గా పేదలకు తన సేవలను అందిస్తున్నారు. గంధంపల్లి గ్రామానికి చెందిన వీరి బంధువులు వెనిగళ్ల రవికుమార్ అమెరికాలో ఉంటూనే చేతన ఫౌండేషన్‌ను స్థాపించి రెండు తెలుగురాష్ట్రాల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చైతన ఫౌండేషన్‌లో రవికుమార్ సొదరులు అనిల్‌కుమార్, వెంకటేశ్వరరావులు ఇక్కడ ఉండి తెలుగు రాష్ట్రాలో తమవంతు ఫౌండేషన్ ద్వారా సేవలు



అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో వేలమంది పేద విద్యార్థులకు ఆన్‌లైన్ చదువుల కోసం లాప్‌టాప్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. గంధంపల్లికి చెందిన వెనిగళ్ల ఆనంద్‌ప్రసాద్ స్వగ్రామంలో ప్రజా కళ్యాణ మంటపాన్ని నిర్మించారు. ఇలా వెనిగళ్ల కుటుంబీకులు అందరు మంచి ఉన్నతమైన స్థాయిలో ఉండడం, ఉన్నతమైన వ్యక్తిత్వంతో సేవా కార్యక్రమాలు చేస్తూ పుట్టిపెరిగిన ఊరుకు, కన్న తల్లిదండ్రుల వంశవృక్షానికి పేరు ప్రఖ్యాతలు తెస్తూ పలువురికి రోల్‌మోడల్‌గా నిలుస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు. రత్నకుమారి భౌతికకాయాన్ని గాంధీ మెడికల్ కాలేజికే దానం చేసి మహోన్నతమైన నిర్ణయం తీసుకున్నారు. అనేకమంది వైద్యులకు మార్గదర్శకులుగా నిలిచిన ఆమె జీవితం మొత్తం వైద్య విద్యసేవకే అంకితం చేశారు. విద్యార్థినిగా మొదలైన ఆమె ప్రయాణం ప్రొఫెసర్‌గా పరిపూర్ణత సాదించి చివరకు తన భౌతిక కాయాన్ని కూడా అదే కళాశాల సేవకే అంకితం చేయడం అపూర్వం. గాంధీ మెడికల్ కలేజిలో బయోకెమెస్ట్రీ ప్రొఫెసర్‌గా పనిచేసిన రత్నకుమారి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ డిసెంబర్ 15న హైద్రాబాద్‌లోని జయనగర్‌లోని వారి స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆమె తండ్రి రాఘవయ్య నుండి ప్రగతిశీల భావాలను అందిపుచ్చుకున్న రత్నకుమారి తన భౌతికకాయాన్ని సాంప్రదా య పద్ధతులను పక్కనబెట్టి గాంధీ మెడికల్ కాలేజికి ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చారు. ఆమె నిర్ణయంలో భాగంగా గాంధీ మెడికల్ కాలేజి బాధ్యు లకు రత్నకుమారి భౌతిక కాయాన్ని అందించి నట్లు ధృవపత్రాన్ని ఆమె భర్త రాధాకృష్ణమూర్తికి అందజేశారు. ఈ మేరకు కళాశాల సీనియర్ ప్రొఫెసర్లు ఆమె భౌతికకాయంపై పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. చనిపోయిన వారి భౌతిక కాయాలను సాంప్రదాయాల పేరుతో కాల్చివేయటాలు కాకుండా మెడికల్ కాలేజి విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా డోనేట్ చేసే ఆలోచనలను ప్రొత్సహించేలా రాధాకృష్ణమూర్తి తీసుకున్న నిర్ణయం ఉందని సన్నిహిత మిత్రులు,పెద్దలు కొనియాడారు.



## గార్లలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గార్ల,డిసెంబర్25,ప్రభాతవార్త:



లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఏసుక్రీస్తు భక్తులు గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని గార్ల, జీవంచపల్లి, పోచారం, పినిరెడ్డిగూడెం, రాంపురం, నగరం, యాదనాయక పురం, ముల్కనూరు, సీతంపేట వివిధ గ్రామాల్లో ఆర్‌సిఎం, సిఎస్ఐ, పెంతుకోస్తు చర్చిలలో క్రైస్తవ భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలోని ఇందిరానగర్, అంబేద్కర్ నగర్ చర్చిలలో, ఏసు కృపా ప్రార్ధన మందిరం, వివిధ ప్రార్ధనా మందిరాల్లో క్రైస్తవులు లోక రక్షకుడు ఏసుక్రీస్తును భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలతో వేడుకున్నారు. ఆయా చర్చిలల్లో పాస్టర్‌లు మాట్లాడుతూ సాటి మనుషులతో ప్రేమ, దయ, కరుణ, త్యాగం, ఏసు జీవితం అందరికి బోదపడేలా చేసిందని అన్నారు. లక్ష రక్షకుడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడువాలని ప్రేమతో దేనినైనా జయించవచ్చని ఏసు జీవితం ప్రపంచానికి మార్గనిర్ధేశం చేసిందన్నారు. అనంతరం హిందూ, ముస్లిం సొదరులతో మేరీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకొని కులాలు వేరైనా మనమంతా ఒక్కటేనని చాటారు. వడ్లమూడి దుర్గాప్రసాద్, ఝాన్సీ లక్ష్మి, వెంకటరెడ్డి, బానోత్ పార్వతిహత్తిరాం, ఆయా పార్టీల నాయకులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమించాలి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్25,ప్రభాతవార్త:

అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు తమ హక్కుల సాధనకై ఉద్యమించాలని కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి మందుల మహేందర్ అన్నారు. గురువారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అసమానతలకు కారణం మనుస్మృతి, మనువాదం అశాస్త్రియమైందన్నారు. దేశంలో మెజార్టీ ప్రజలకు సహజసిద్ధమైన ప్రకృతి వనరులను దూరం చేయడానికి దుర్మార్గమైన కర్మ సిద్ధాంతాన్ని నమ్మించడానికి ప్రపంచంలో మరెక్కడ లేని విధంగా మనదేశంలో బ్రహ్మణీయ మనువాద శక్తులు అమలు చేస్తున్నాయని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ దేశానికే ప్రమాధం అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్య చట్టాలు అమల్లోకి వచ్చాయన్నారు. భారత రాజ్యాంగం అమలుకోసం ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

రేగొండ డిసెంబర్ 25 ప్రభాతవార్త :

తెలంగాణ ఉద్యమకారుడు పత్తి బుచ్చిరెడ్డి తల్లి పత్తి మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబాన్ని గురువారం భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. మల్లమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, రేగొండ టౌన్



ప్రెసిడెంట్ కోలేపాక బిక్షపతి, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, నాయకులు ఏడెల్లి శాంతి రెడ్డి, గోగుల చంద్రాకర్ రెడ్డి, గుర్రాల సుమన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని, భారతరత్న వాజ్ పేయ్ జయంతి వేడుకలు

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**

మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ 101 జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని బిజెపి కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్ లు మాట్లాడుతూ భారత ప్రధానిగా వాజ్పేయి మూడుసార్లు పనిచేశారని ఆయన హయాంలో అనేక దేశ అభివృద్ధి, భద్రతను సమతుల్యం చేస్తూ విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ప్రోక్రాన్ లో అణు పరీక్షలు జరిపి మన దేశాన్ని అణు శక్తిగా మార్చారని కొనియాడారు. కార్గిల్ యుద్ధ విజయం సాధించిన ఘనత వాజ్పేయికే దక్కుతుందన్నారు. గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా గ్రామ గ్రామానికి రోడ్లను నిర్మించారని పేర్కొన్నారు. 2014 డిసెంబర్ 25 రోజున వాజ్పేయి జయంతి సందర్భంగా ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం సువరిపాలన దినోత్సవం గా ప్రకటించారని తెలిపారు. ఆయన దేశానికి చేసిన సేవలకు గుర్తింపుగా



2015లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి లు సుంకేటి విజయ్, మర్రి నందకిషోర్, బిజెపి నాయకులు తోకల సత్య నారాయణ, కొండ్లేపు శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ రెడ్డి, భోగ దత్తు, పుల్ల సౌజన్య, బిజేపీ పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల లావణ్య, చెట్ల పెల్లి సత్య నారాయణ, గౌడ్ జుంగుల అనిల్ గౌడ్, పట్టణ కార్యదర్శులు బొడ్ల ఆనంద్ దండికే నరసయ్య, పట్టణ కోశాధికారి తల్లోజు భాస్కర్, బీజేవైఎం నాయకులు గోపవేని రమేష్ యాదవ్, కలిగోట శ్రీకాంత్, భీమ్నాథ్ విజయ్, రాజయ్య , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వాజ్ పేయి జయంతి వేడుకలు

**మల్లాపూర్,ప్రభాతవార్త:**




మల్లాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనత పార్టీ కార్యాలయంలో గురువారం బిజెపి మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, భరతమాత ముద్దుబిడ్డ, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాజ్పేయి పాలన అంటే సుపరిపాలనకు చిరునామా అని అందుకే ఆయన జయంతిని మనం 'సుపరిపాలన దినోత్సవం'గా జరుపుకుంటున్నాం అన్నారు.సుపరిపాలన అంటే ప్రజల పట్ల పాలకుడికి ఉండాల్సిన జవాబుదారీతనం. అటల్ బిహారీ వాజ్‌పేయి నా జీవితంలో ఒక ముఖ్యమైన అంతర్భాగం. ఆయన చూపిన బాటలోనే నేను నా సుదీర్ఘ రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తున్న, భారతదేశ మౌలిక సదుపాయాల రంగంలో వాజ్పేయి తీసుకొచ్చిన విప్లవం మరువలేనిది. రహదారులు, టెలికాం, విద్య... ఈ మూడు రంగాల్లో నేడు మనం చూస్తున్న ఆధునికతకు పునాది వేసింది వాజ్పేయి. రాజకీయాలకు విలువల వన్నెలు అద్దిన అరుదైన వ్యక్తి ఆయన. నేటి కాలంలో రాజకీయం అంటే కేవలం అధికారం అనే భావన పెరిగిపోయింది. కానీ, వాజ్పేయి విలువలకు పట్టం కట్టారు. ఒక్క ఓటు తేడాతో అధికారాన్ని కోల్పోయే పరిస్థితి వచ్చినా ఆయన ప్రజాస్వామ్య విలువలకే కట్టుబడ్డారు. భారత రాజకీయాల్లో సమున్నత వ్యక్తిత్వ శిఖరమైన ఆయన గురించి యువతరం తెలుసుకోవాలి. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి ,మండల ఉపాధ్యక్షులు లవంగ శివ, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు శాంతమ్మ ,మల్లాపూర్ పట్టణ అధ్యక్షులు ముస్కెరి రాజు కుమార్,బూత్ అధ్యక్షులు ఎర్ర రాజు, ముత్యాల గంగరాజు,, భూక్యా రాజశేఖర్, మొరపు జలపతి, పాల్గొన్నారు.

## శతవసంత యోగాచార్యులు జాతీయవాది బాలయ్యకు ఘన సన్మానం

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**

జాతీయవాది,యోగాచార్యులు,వివేకానంద యోగా కేంద్ర వ్యవస్థాపకులు పట్టణానికి చెందిన చిట్యాల బాలయ్య 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆయనను రిక్రూట్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ పట్టణంలో గురువారం ఘనంగా సన్మానించి, భగవద్గీతను ప్రదానం చేశారు.ఈసందర్భంగా వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ.. బాలయ్య చిన్న కుమారుడు శ్రావణ్ కుమార్ ఆర్య జూనియర్ లెక్చరర్ నూతన గృహప్రవేశం, వారి కుమార్తె నూతన వస్త్రాలంకరణ మహోత్సవం సందర్భంగా తండ్రికి శతవసంతం వేడుకను నిర్వహించి గౌరవించడం అభినందనీయమని పేర్కొన్నారు.చిన్నతనం నుంచే ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తగా సేవలందిస్తూ, సంఘస్ఫూర్తితో వివేకానంద యోగా కేంద్రాన్ని స్థాపించి



ఎందరికో యోగా పరిచయం చేసి,యోగామహోన్నత్యాన్ని చాటిన బాలయ్య సేవలు మరువలేనివని తెలిపారు. 101వ వసంతంలో కూడా యవ్వనోత్సాహంతో నిత్యం యోగ ధ్యానంలో లీనమై ఉండడం,యోగా ధ్యాన మహత్యానికి నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు నిత్య యోగా-ధ్యానం అమలు చేయాలని వేల్పుల స్వామి యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.ఈకార్యక్రమంలో కంటె జనార్దన్,గోపు రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నర్సింగరావు

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో పలు చర్చిలలో గురువారం ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సాటి మనుషుల మధ్య ప్రేమ సమాజ శాంతి ఏసుక్రీస్తు మానవాళికి అందించిన గొప్ప బోధన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సర్వ మతాలను సమానంగా గౌరవిస్తూ సర్వమత సమ్మేళనానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేదల సంక్షేమమే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రజలందరి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూదిగామ్ గంగాధర్, అమ్మక పేట సర్పంచ్ భాస్కర్ రెడ్డి, వంశీ పిట్టల, కంతి ప్రమోద్, పాస్టర్లు కత్తి బాబురావు, బలిపీఠం, గిద్యోన్, జోసెఫ్ లు ఉన్నారు.

## గోల్డెన్ స్టార్ 2025 అవార్డు పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :**



మెట్టుపల్లి పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆర్. యు. పి. పి టీ. ఎస్. జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు వివిధ జిల్లా రాష్ట్ర స్థాయి అవార్డు లు పొందిన అల్లకట్టు సత్యనారాయణకు 2025 సంవత్సరము గాను వివిధ సేవలు అందించిన సందర్భంగా గోల్డెన్ ఎరా బుక్స్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ వారు గోల్డెన్ స్టార్ 2025 అవార్డు గురువారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఈ అవార్డు రావడం నాకు ఎంతో ఆనందకరంగా ఉంది ఇక ముందు మరిన్ని ఉన్నతమైన సేవలను అందించటానికి ముందుఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, అధికారులు, రాజకీయ నాయకులు, బంధువులు, తదితరులు అభినందించారు.

# మెట్‌పల్లి వార్త

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు


**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిపారు. పట్టణంలోని మిషన్ హాస్పిటల్ వెనక గల చర్చిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ పోలీస్ శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్, దొంతుల ఆంజనేయులు, బొప్పరాతి లక్ష్మణ్, ఆల్టొండర్ గంగాధర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి నీటి పంపిణీ యంత్రం అందచేత

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**



మండలంలోని ఆత్మకూరు గ్రామపంచాయతీ కార్యాలయానికి నీటి పంపిణీ యంత్రం(చల్లని,వేడి నీటి)ను గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ల్యక్క మహిపాల్ లాస్య లు సర్పంచ్ చిట్యాల రాజారాం,ఉప సర్పంచ్ కసాడి తిరుపతి లకు గురువారం విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ రాజారాం మాట్లాడుతూ..గ్రామపంచాయతీ కి విరాళంగా ఇచ్చిన ఏ వస్తువు అయినా గ్రామ ప్రజలు అందరికి ఉపయోగపడుతుందని,ఇదే విధంగా గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి రావాలని కోరారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ రెడ్డి,వార్డు సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మల్లాపూర్ ప్రభాతవార్త**



మల్లాపూర్ మండల కేంద్రంలోనిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మల్లాపూర్ మేజర్ గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముద్దం శరత్ గౌడ్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండి లింగస్వామి గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిరెడ్డి లక్ష్మణ్ ఉయ్యాల లక్ష్మణ్ మకిలి రాకేష్ దళిత రాజు తదితరులు పాల్గొన్నారు..

## మూఢ నమ్మకాలను ప్రజలు విడనాడాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మూఢనమ్మకాల పేరిట బాబాల ను నమ్మి ప్రజలు మోసపోవద్దని సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి పిలుపునిచ్చారు. గురువారం గంభీరావుపేట మండలం హీరాలాల్ తండా సమీపంలో మంత్రాల పేరిట జరుగుతున్న వాటిపై తండా వాసులతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. శాస్త్ర సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న దేశంలో మంత్రాలకు ఎలాంటి తావు లేదన్నారు. ఇంట్లో జ్వరం రావడంతోనే ఎవరో చేశారని నెపంతో బాబాల దగ్గరికి వెళ్తే అయినవాళ్లే చేశారని వారు చెబుతారని అన్నారు. దాంతో కుటుంబాల్లో కలహాలు వచ్చి ఒకరినొకరు నమ్ముకునే పరిస్థితి లేకుండా చేస్తారని తెలిపారు. మూడ నమ్మకాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. కొంతమంది వ్యక్తులు మ్యాజిక్ పేరిట ఎన్నో జిమ్మిక్కులు చేస్తారని వాటిని నమ్మకూడదని అలాంటి చర్యలకు పాల్పడిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. మూఢనమ్మకాలపై గ్రామంలోని యువత ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. నేడున్న పరిస్థితులలో మంత్రాలు ఏమీ లేవని కొంతమంది వ్యక్తులు మంత్రాల పేరిట ప్రజలను



నమ్మించి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటివారు ఎవరున్నా స్థానిక పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. బురిడీ కొట్టించే బాబాలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. అలాంటి వారిని దరిదాపులకు రానివద్దని సూచించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ భూక్య పద్మ, ఉప సర్పంచ్ అజ్మీర భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు చెవుల మల్లేశం లతోపాటు తండావాసులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో ముదిరాజ్ లు సత్తా చాటాలి

ముదిరాజ్ ల ఆత్మీయ సమ్మేళనంలో నూతన పాలకవర్గ సభ్యులకు సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రానున్న ఎంపీటీసీ జెడ్పిటీసీ ఎన్నికలలో ముదిరాజ్ లు సంఘటితంగా ఐక్యమై సత్తా చాటాలని మండల ముదిరాజుల సంఘం అధ్యక్షులు శ్రీత బోయిన లక్ష్మణ్ పిలుపునిచ్చారు. గురువారము గంభీరావుపేట మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం భవనంలో ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలలో మాదిరిగానే అదే స్ఫూర్తితో గ్రామాల్లోని ముదిరాజులంతా ఐక్యమత్యంతో రానున్న ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో అత్యధిక మెజార్టీ సాధించాలని కోరారు. ముదిరాజులంతా సంఘటితంగా ఉండి పోరాడితేనే పదవులతో పాటు సమస్యలు పరిష్కారము అవుతాయన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషిచేసి ముదిరాజుల ఐక్యతను చాటి చెప్పాలని కోరారు. మండల వ్యాప్తంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, ముదిరాజ్ పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్ష హనుమాన్లు మండల ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు, ఉపాధ్యక్షులు ముచ్చ ఆనందం, పిట్ల నరసయ్య, కోశాధికారి తోకె దేవదాసు, సంయుక్త కార్యదర్శి రంగు దేవయ్య, జిల్లా ఉపాధ్యక్షులు శివంది దేవేందర్, గౌరవ అధ్యక్షులు వీరబోయిన రమేష్, మండల మత్స్య మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు నాగారపు దేవేందర్, ఏఎంసీ మాజీ చైర్పర్సన్ సుతారి బాలవ్వ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల నర్సయ్య, బిజెపి అధ్యక్షులు కోడె రమేష్, నూతనంగా ఎన్నికైన సర్పంచు రాజబోయిన అర్చన ఆంజనేయులు, ఉపసర్పంచ్ మెతుకు బాబు, అబ్రవేని నర్సింలు, కోలరాజు లతోపాటు నూతన పాలకవర్గ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త



:మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . గురువారం వాజ్‌పేయి 101 జయంతి సందర్భంగా చిత్రపటానికి పట్టణ అధ్యక్షుడు పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ భారతదేశానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడెపు రవీందర్,సీనియర్ నాయకులు మ్యాన రాంప్రసాద్, గుడూరు భాస్కర్, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్,కొండ నరేష్ , మోర శ్రీహరి, అంకారపు రాజు, కంబోజు శ్రీధర్, దేవరాజు, మోర రవి, రమేష్ చారి, తాటిపాముల సత్యం, పోశెట్టి, దేవేందర్ , ప్రతాప్, వోడనాలా శేఖర్ , మొగిలి రాజు, గాలి శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు గురువారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకొని పలు గ్రామాలలోని చర్చ్ లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేకులు కట్ చేశారు. ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు చర్చ్ లలో పాస్టర్లు ఏసుక్రీస్తు సందేశాలను వినిపించారు.



## కళ్ల ఎదుటే ఆడుకుంటూ అంతలోనే అనంత లోకాలకు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త



:సిరిసిల్ల పట్టణం సర్దార్ నగర్ లో బుధవారం రాత్రి ఆడుకుంటూ కొత్తగా నిర్మిస్తున్న భవనం సంపులో పడి నిక్షేష్ (6) బాలుడు మృతి చెందాడు.అప్పటి వరకు కళ్ళ ముందు ఆడుకుంటూ కనిపించి.. అంతలోనే తిరిగి రాని లోకాలకు వెళ్లడంతో తల్లి లే నాన్న.. అన్నం తినిపిస్తా అంటూ రోదించడంతో కాలనీవాసులు దిగ్భ్రాంతి చెందారు . పోలీసులు , కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం..పట్టణంలోని సర్దార్ నగర్ చెందిన లావణ్యకు శ్రీనివాస్ దంపతుల కు నిక్షేష్ అనే కుమారుడు ఉన్నాడు. తల్లి లావ ణ్య నిత్యం అనారోగ్యానికి గురవుతుండడంతో రెండు సంవత్సరాలుగా తల్లిగారిం టిలో ఉంటోంది. కుమారుడు నిక్షేష్ ను శివనగర్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నాడు . పాఠశాలకు క్రిస్మస్ సెలవులు ఇవ్వడంతో బాలుడు ఇంటి వద్దనే ఉంటున్నాడు. బుధవారం సాయంత్రం ఆడుకునేందుకు బయటకు వెళ్లిన నిక్షేష్ రాత్రి అయినప్పటికీ రాకపోవడంతో తల్లి లావణ్యతోపాటు కుటుంబీకులు గాలింపు చేపట్టారు. వారి ఇంటి దగ్గరలో ఓ వ్యక్తి నూతనంగా నిర్మిస్తున్న ఇంటితో పాటు సెప్టిక్ ట్యాంక్ను నిర్మిస్తున్నాడు. సెప్టిక్ ట్యాంకుపైన ఎలాంటి కప్పు లేకపోవడం తో బాలుడు అందులో పడిపోయి మృతి చెందాడు. తల్లితోపాటు కుటుంబ సభ్యు లు గాలిస్తుండగా సంపులో నిక్షేష్ మృతదేహం కనిపించడంతో పైకి తీసి జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు చేసి మృతిచెందాదని ధ్రువీకరించిన ట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన ఇంటి యజమానిపై చర్యలు తీసుకోవాలని నిర్మాణం జరుగుతున్న ఇంటి ఎదుట బాలుడి శవంతో గురువారం కుటుంబీకులు ఆందోళనకు దిగారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని ఆందోళన చేస్తున్న కుటుంబీకులకు నచ్చజెప్పి అక్కడ నుంచి పంపించారు




## ఘనంగా వాజ్ పేయ్ జయంతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



భారత ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయి 101 జయంతి వేడుకలు గురువారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ అధ్యక్షతన వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రధానిగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు దేవసాని కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, నాయకులు సర్వోత్తమ్, కిషన్ రావు, డాక్టర్ సత్యనారాయణ, రవీందర్, ఎల్లం, రమేష్, దేవరాజు, దేవేందర్ యాదవ్ లతోపాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్ పేయ్ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట ప్రభాతవార్త:



భారత ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయి 101 జయంతి వేడుకలను బీజేపీ నాయకులు గురువారము మండల కేంద్రములోఘనంగా నిర్వహించారు.మండల బిజెపి అధ్యక్షుడు అనిల్ కుమార్ అధ్యక్షతన వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.నిస్వార్థ ప్రజా సేవకుడు అని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు దేశెట్టి శ్రీనివాస్,మ్యాకల మల్లేశం,హరీష్,చంద్రం పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో అయ్యప్ప మహా పడి పూజ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రములో గురువారం భక్తులు అయ్యప్ప స్వామి మహాపూజ నిర్వహించారు.కన్నె స్వామి ముత్యం బాలాగౌడ్ ఇంటిలో జరిగిన మహా పడి పూజ కార్యక్రమం రాజు గురు స్వామి ఆధ్వర్యంలో జరిగింది.అయ్యప్ప పడి పూజ భక్తుల జీవితాల్లో ఆధ్యాత్మిక శాంతిని, దైవ కృపను కలిగించే ఒక పవిత్రమైన ఆచారం అని గురు స్వామి బోధించారు.పూజలోఒక్కొక్కమెట్టుకు స్నానం,గం ధం,పుష్పాలు,దీ పం,దూపం,నైవేద్యం, సమర్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాగరాజు శర్మ,అయ్యప్ప భక్తులు, కన్నె స్వాములు పాల్గొన్నారు.

## పెన్షన్ ప్రయోజనాల చెల్లింపునకు ఆర్థిక మంత్రికి వినతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ఏడాదిన్నరకు పైగా పెన్షన్ ప్రయోజనాలు అందక రాష్ట్రంలో 16 వేల మంది రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క కు వినతిపత్రం అందించామని రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ తెలిపారు .గురువారం హైదరాబాద్ లో డిప్యూటీ సీ ఎమ్.భట్టి విక్రమార్క ను కలిసి రాష్ట్ర వ్యాప్తంగా 16 వేల మంది పెన్షనర్స్ కు వెంటనే పెన్షనరీ బకాయిలు విడుదల చేయాలని, మెరుగైన ఫీట్మెంట్ తో పీ.ఆర్.సీ, మంజూరు చేయాలని ,నగదు రహిత వైద్యం అందించాలని,తదితర సమస్యలు మంత్రి దృష్టికి తెచ్చామని హరి అశోక్ కుమార్ తెలిపారు.జిల్లా నుంచి టి.పి.సి.ఏ. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము,ఉపాధ్యక్షుడు వేలముల ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మహా పడిపూజలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

### డాక్టర్ బోగ శ్రావణి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పోలాస గ్రామంలోని అయ్యప్ప దేవాలయంలో జరిగినమహా పడిపూజవేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసినకుంకుమ పూజ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్ పాల్గొని,స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మిల్కూరి రాజన్న, ఒల్లాల రాజశేఖర్, కూర్మ రమేష్, సంఘ తిరుపతి, గడ్డి మల్లేష్, గోసంగారి నాగరాజు, జుంగోని లత శంకర్, ముద్దం నీలకంఠ, మసీదు వాణి సుధాకర్, కూర్మ రాజు, గడ్డం గంగాధర్, ఉప్పు కిషన్, రెంటం తిరుపతి,ఎడ్ల మల్లయ్య,రెంటం గంగారెడ్డి, బుర్ర వేణు,నడిపి గంగన్న,అటుకుల సులోచన,బిడుదల లక్ష్మణ్,బోనగిరి అనిల్, దశరథ రాజశేఖర్,కత్రోజి భూమేష్,సిద్ధం అఖిల్,పెద్ద సంఖ్యలో మహిళలు,గ్రామస్తులు పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు.

## అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్ క్రమబద్ధీకరించిన ట్రాఫిక్ ఎస్ఐ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..



జగిత్యాల పట్టణంలోని నట్రాజ్ చౌరస్తా లో నిత్యం కూరగాయలు అమ్మే వారితో హోటల్ వారితో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లేశం దృష్టికి తీసుకు వెళ్లగా సానుకూలంగా స్పందించి, కూరగాయలు అమ్మే వారితో హోటల్ వారితో మాట్లాడి రోడ్డుపై కాకుండా పక్కన నిలుపుకొని వ్యాపారాలు చేసుకోవాలని అంతేకాకుండా రోడ్లపై ద్విచక్ర వాహనాలు అడ్డదిడ్డంగా నిలపడం వలన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని దాని వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇకనైనా కూరగాయలను రోడ్డుపై కాకుండా పక్కన పెట్టుకుని ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవకుండా చూడాలని కూరగాయల వ్యాపారులకు మరియు హోటల్ యజమానుల కు తెలిపారు

## ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామానికి చెందిన గొల్లపల్లి అనిల్ ప్రమాదవశాత్తు గాయపడి జగిత్యాలలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి అనిల్‌ను పరామర్శించి, అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.వెంట సర్పంచ్ గంగోత్రి పరశురామ్ గౌడ్, డిష్ జగన్, నక్కల రవీందర్ రెడ్డి,కొలగాని సత్యం తదితర నాయకులు ఉన్నారు.

## అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న తొలి జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలోని అయ్యప్ప దేవాలయంలో గురువారం రోజున నిర్వహించినఅయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా తొలి జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో వసంత సురేష్ తో పాటు నాయకులు గంగరాజం,పోచమల్లు,కొండల్ స్వామి, రాజేష్, దామోదర్, మొండయ్య, పలువురు అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం సర్వమత సమ్మేళనానికి ప్రాధాన్యత ఇస్తుంది

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్ ప్రభాతవార్త

ప్రజా ప్రభుత్వం సర్వమత సమ్మేళనానికి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు..వారు మాట్లాడుతూ సాటి మనుషుల మధ్య ప్రేమ, సమాజ శాంతి ఏసుక్రీస్తు మానవాళికి అందించిన గొప్ప బోధన అన్నారు.ప్రజా ప్రభుత్వం సర్వ మతాలను సమానంగా గౌరవిస్తూ, సర్వమత సమ్మేళనానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు.పేదల సంక్షేమమే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు.గత 40 సంవత్సరాలుగా తాను క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం జరుగుతుందని .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు.. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున సేమి క్రిస్మష్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్లు సమసమాజ స్థాపనకు కృషి చేయాలని,ప్రార్థన మందిరాలకు వచ్చే వారికి ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతుందని తెలిపారు.ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి నాగరాజు. పిసిసి సభ్యులు తొట్ల అంజయ్య. తండ్రియాల సర్పంచ్ జంగ శివాని రంజిత్ .కథలాపూర్ సర్పంచ్ న్యావనంది శేఖర్. కథలాపూర్ ఉప సర్పంచ్ చెట్పల్లి ప్రసాద్. నాయకులు కల్లెడ గంగాధర్.చారి. పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు






## క్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శం

### మన మతాన్ని ప్రేమిస్తూ..ఇతర మతాన్ని గౌరవించాలి

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి

రాయికల్ ప్రభాతవార్త:



పండుగలను గౌరవించే సంస్కృతి తెలంగా!!ణ ప్రభుత్వానికి ఉందని, క్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శవంతమైనవని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.గురువారం రాయికల్ మండలం కుమ్మరి పెల్లి గ్రామ చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మేళనం అని మన మతాన్ని ప్రేమిస్తూ.. ఇతర మతాన్ని గౌరవించాలని పేర్కొన్నారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ,క్షమా గుణం,సహనం, దాతృత్వం, త్యాగం లాంటి గుణాలతో ఏసుక్రీస్తు తన జీవితం ద్వారా మానవాళికి సందేశాన్ని ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ నిగ హనోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,మున్నా, బత్తిని భూమయ్య,కడకుంట్ల నరేష్,మండ రమేష్,బత్తిని నాగరాజు,శివ,రాజేష్,నిగ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాబితాపూర్ గ్రామ శివారులో !!2025 డిసెంబర్ 24 బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో చెలిగల్ గ్రామానికి చెంది!!నబుర్ర శ్రీనివాస్ 53 !!చికిత్స పొందుతూ మరణించారు.ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి జాబితాపూర్ గ్రామ శివారులోని బి.బి. రాజుపల్లి రోడ్డు సమీపంలో బుర్ర శ్రీనివాస్ తన ఫ్యాషన్ ప్రో బైక్‌పై కోడలు మానసతో కలిసి చొప్పదండి వైపు వెళ్తుండగా, ముందు వెళ్తున్న టీవీఎస్ ఎక్సెల్ వాహనదారుడు దోనకొండ రాజయ్య ఒక్కసారిగా బండిని కుడివైపునకు తిప్పాడు. దీంతో శ్రీనివాస్ బైక్ ఆ వాహనాన్ని ఢీకొట్టింది.తీవ్ర రక్తగాయాలైన శ్రీనివాస్‌ను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని వన్ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ,2025 డిసెంబర్ 25 గురువారం ఉదయం సమయంలో మృతి చెందారు.మృతుని కుమార్తె బుర్ర శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు!!జగిత్యాల రూరల్ పోలీసులు!!కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కొల్వాయి గ్రామంలో ఘనంగా కిస్మస్ వేడుకలు

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కోల్వాయి గ్రామం లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్. ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ పాపులను రక్షి ంచుడాకు క్రీస్తు ఈ లోకంలో జన్మించాని, ఇందుకు గాను క్రిస్మస్ క్రీస్తు జన్మదినం సందర్భంగా కిస్మస్ వేడుకలు యావత్తు ప్రపంచం మొత్తం నిర్వహించడం క్రీస్తు జన్మదినం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ రంగు లక్ష్మణ్ , మరియు వార్డ్ సభ్యులు, మరియు బేతేస్తా ప్రార్థన మందిరం కొల్వాయి సంఘ సభ్యులు కుంబాల రాజన్న, కనకం ఆగస్టిన్, మొగిలి, రమేష్, ఆనంద్, శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## స్వగ్రామాభివృద్ధికి సహకారం అందిస్తా..

**గ్రామానికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తా..**

**పద్మనాభస్వామి ఆలయ నిర్మాణానికి సహకరిస్తా...**

**అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం**

**నార్కోటిక్స్ ఎస్పీ (ఈగల్ టీం) రావుల గిరిధర్**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తాను పుట్టిన స్వగ్రామం పాత నుస్తులాపూర్ తో పాటుగా ఇందిరానగర్, రామక్రిష్ణ కాలనీ గ్రామాలకు తనవంతుగా సహకారం అందిస్తూ అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని నార్కోటిక్స్ ఎస్పీ (ఈగల్ టీం) రావుల గిరిధర్ తెలిపారు. ఆయన తన సతీమణి చైల్డ్ రైట్స్ కమీషన్ మెంబర్ అపర్ణ తో కలిసి నుస్తులాపూర్ రెవెన్యూ గ్రామం రామకృష్ణకాలనీ గ్రామ పంచాయతీ పరిధిలోని అనంతపద్మనాభస్వామి ఆలయ స్థలాన్ని, అసంపూర్తిగా ఉన్న ఆలయ నిర్మాణ పనులను వారు స్థానిక సర్పంచ్ గుజ్జుల శ్వేత, స్థానిక నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన పాలకవర్గంతోపాటు గ్రామస్తులందరూ సహకారం అందించాలని కోరారు. రాజీవ్ రహదారి పక్కనే ఉన్న ఆలయ స్థలంలో అనంతపద్మనాభ స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులందరితోపాటు తాను కూడా దాతల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. ఆలయ స్థలానికి సంబంధించిన అన్నీ పత్రాలను ఎండోమెంట్ ఆఫీసులో సమర్పించి అనుమతులు తీసుకుని పనులు ప్రారంబించేందుకు ఏర్పాట్లు చేసుకుందామని గ్రామస్తులతో పేర్కొన్నారు. తిరువనంతపురంలో మాదిరిగా ఆలయ నిర్మాణం చేపడితే భాగుంటుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విలువైన ఆలయ స్థలం అన్యాక్రాంతం కాకుండా చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. తాను నుస్తులాపూర్, రామకృష్ణకాలనీ గ్రామాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకారం అందిస్తానని సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని గ్రామస్తులను కోరారు. గ్రామాల్లో ఇంటింటా సోలార్ పవర్, ఇంకుడు గుంతలు, వర్మీకంపోస్టు ఎరువుల తయారీకి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్వేతప్రణీత్ రెడ్డి తోపాటు వార్డు సభ్యులను ఎస్పీ దంపతులు సన్మానించారు. అనంతరం ఎస్పీ దంపతులను సర్పంచ్, వార్డు సభ్యులు, పలువురు న్యాయవాదులు, గ్రామస్తులు సన్మానించారు. ఆయన వెంట సర్పంచ్ తోపాటు మాజీ సర్పంచ్ లు రావుల రమేష్, గుజ్జుల రవీంధర రెడ్డి, కిన్నెర సారయ్య, నాయకులు సుగుర్తి జగదీశ్వరా చారి, కొమ్మెర మల్లారెడ్డి, దావు సంపత్ రెడ్డి, రావుల జీవన్, వేల్పుల ఒదయ్య, దావు శ్రీనివాస రెడ్డి, ఎదులాపురం సత్యం, బాల్ రెడ్డి, బాలస్వామి, న్యాయవాదులు గుజ్జ సతీష్, కటకం శ్రవణ్ కుమార్, సిరికొండ శ్రీధర్ రావు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మాపూర్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.....

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లో గురువారం క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్యంగా మహాత్మా నగర్ గ్రామం ఎల్ఎండి కాలనీలో గల సిఎస్ఐ ఆల్ సెయింట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా కరీంనగర్ పాస్టర్ చైర్మన్ రెవరెండ్. రెడ్డి మల్ల ప్రసాద్ క్రిస్మస్ కు సంబంధించి వాక్యోపదేశం చేశారు. ఏసు పుణ్య పురుషుడు అని అన్నారు. విశ్వాసులమైన మానవులు దేవుణ్ణి కొనియాడాలని. తోటి సహోదరులను ప్రేమించాలని, ప్రేమించకపోతే హంతకులమే అని అన్నారు. మనుషులమైన మనం అందరితో సమాధానంగా ఉండాలని యెహోవ చెప్పారని అన్నారు. చీకటి వెలుగుల సంగమమే క్రిస్మస్ అని ప్రజలందరూ శాంతి సమాధానంతో కలిసి మెలసి ఉండాలి అని సూచించారు. ప్రస్తుతం అన్యాయం, పాపము పెరిగి పోయిందని, ప్రజలు దేవునికి వ్యతిరేకమైన మార్గంలో వెళ్తున్నారు. అందరినీ సన్మార్గంలో నడిపించేందుకు అందరినీ ప్రక్షాళన చేయడానికే ఏసు జన్మించాడానీ బోధించారు. ఈ వేడుకల్లో భాగంగా క్రైస్తవులు క్రిస్మస్ ప్రత్యేక గీతాలను ఆలపించారు. అనంతరం కమిటీ నిర్వాహకులు సండే స్కూల్ చిల్డ్రన్స్ తో కలిసి పాస్టర్ రెడ్డి మల్ల ప్రసాద్ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం అందరూ ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మానకొండూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

**కొండపల్కల, పోచంపల్లి గ్రామ చర్చిలో ప్రార్థనలు**

మానకొండూర్, ప్రభాతవార్త :

ప్రపంచ మానవాళి రక్షణ కోసం ప్రజల పాపాల నుండి పరిహారం చేయడానికి జీవముగలదేవుడే మానవ అవతారిగా, లోక రక్షకుడిగా యేసుక్రీస్తు జన్మించిన గొప్ప పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మానకొండూర్ మండల వ్యాప్తంగా క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందోత్సవాలతో అత్యంత వైభవంగా క్రిస్మస్ వేడుకలను గురువారం





ఘనంగా జరుపుకున్నారు. ప్రార్థన మందిరాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రత్యేక గీతాలు, ప్రార్థనలు, నృత్యాలతో ప్రభువైన యేసు త్యాగాలను మననం చేసుకొని, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థన మందిరాలలో క్రిస్మస్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. మండలంలోని కొండపల్కలలోని పరిశుద్ధ ప్రార్థన మందిరం లో దైవజనులు జయరాజ్ భాగ్య, అలాగే పోచంపల్లిలోని రా రాజు యేసు క్రీస్తు ప్రార్థన మందిరంలో దైవజనులు ఉండాటి అంజయ్య, (అహరోన్ ) పుష్ప, క్రైస్తవ సోదర సోదరీమణులకు సందేశం ఇచ్చారు. యేసు క్రీస్తు జననం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఏసు ప్రభువు జీవితం అందరికీఆదర్శప్రాయమని, తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించేలా ఏసు క్రీస్తు మార్గనిర్దేశం చేశారని, పాపులను రక్షి ంచుటకు సకల ప్రజల పాపాలను ప్రాయశ్చితం చేయుటకొరకు ఏసుక్రీస్తు జన్మించాడని దైవ సందేశం అందించారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తుమహోన్నతసందేశాలు అందించారని తెలిపారు. ప్రజలందరూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని యేసును ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సదయ్య, క్రాంతి, శ్రావణ్తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధితోనే దేశ ప్రగతి

**గ్రామాల పురోగతికి ప్రధాన వనరు వ్యవసాయం**

**కిసాన్ జాగరన్ అధ్యక్షుడు సుగుణాకర్ రావు**

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త:

గామాలలో ప్రధాన ఆర్థిక వనరుగా ఉన్న వ్యవసాయం అభివృద్ధి చెందినప్పుడే దేశ ప్రగతి సాధ్యమవుతుందని కిసాన్ గ్రామీణ మేళా నిర్వాహకుడు, కిసాన్ జాగరన్ అధ్యక్షుడు పోల్సాని సుగుణాకర్ రావు అన్నారు. కిసాన్ జాగరణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్న కిసాన్ గ్రామీణ మేళా రెండవ రోజు కార్యక్రమాలు అత్యంత ఉత్సాహంగా కొనసాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులు పాటించాల్సిన ఆధునిక సాగు పద్ధతులు, ఆదాయ వృద్ధి మార్గాలపై వ్యవసాయ రంగ నిపుణులు విస్తృతంగా అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలతోనే రైతుకు అధిక ఆదాయం పొందవచ్చున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో లోయర్ మానేర్ డ్యాం, మిడ్ మానేర్, ఎగువ మానేర్, కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులతో నేడు ఒక వాటర్ జంక్షన్ గా రూపాంతరం చెందిందన్నారు. కరీంనగర్ జల కుండలిగా ఉండడం వల్లనే వరి సమృద్ధిగా పండుతోందన్నారు. నీటి వనరులు ఉన్న ఈ ప్రాంతంలో రైతులు కేవలం వరి పంటకే పరిమితం కాకుండా, చేపలు, రొయ్యల పెంపకం వంటి లాభసాటి రంగాల వైపు దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయంతో సమాంతరంగా, ఆక్వాకల్చర్ అభివృద్ధి చేయవచ్చున్నారు. భవిష్యత్తులో కరీంనగర్ నుంచే విదేశాలకు చేపలు, రొయ్యలు ఎగుమతి చేసే స్థాయికి రైతులు ఎదగాలని ఆకాంక్షి ంచారు. నీలి విప్లవం తీసుకువచ్చేందుకు అనుకూలమైన వాతావరణం కరీంనగర్ జిల్లాలోనే ఉందన్నారు. . ఈ కార్యక్రమంలో పలువురు ఎఫ్పీఓ అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట సర్పంచ్ ధర్నా

మానకొండూర్: ప్రభాతవార్త:

మానకొండూరు మండలం లక్ష్మీ ్మపూర్ గ్రామంలోని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట వైద్య సిబ్బంది నిరక్ష ్యంపై గురువారం గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ, ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు ఆస్పత్రి ఎదుట ధర్నా చేపట్టారు. మండల పరిధిలోని లక్ష్మీ ్మపూర్ గ్రామంలోని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉదయం 9గం.ల నుండి 12గం.ల వరకు విధులు నిర్వర్తించాల్సి ఉండగా వైద్య సిబ్బంది ధుమ్మా కొట్టారు. వైద్య సేవల కోసం వచ్చిన రోగులు గ్రామ సర్పంచ్ కు గ్రామస్తుల సమాచారం తెలుపగా సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ, ఉప సర్పంచ్ గ్రామస్తులు ఆసుపత్రికి చేరుకుని వైద్య సిబ్బంది నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహంతో గేటుకు తాళం వేసి ధర్నా చేపట్టారు. దీంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆసుపత్రికి చేరుకుని ఇలాంటి సంఘటనను పునారావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, తాము సెలవుల్లో ఉన్నానని తెలిపారు. దీంతో గ్రామస్తులు ధర్నాను విరమింప చేశారు.



## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న బీహార్ డిఐజి

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయం



శ్రీ భీమేశ్వర స్వామి వారిని బీహార్ రాష్ట్ర డిఐజి పోరిక సుధీర్ కుమార్ గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షకులు రాజేందర్ డిఐజికి శేషవస్త్రం కప్పి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న వరంగల్ ఎమ్మెల్సీ

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి వారిని వరంగల్ ఎమ్మెల్సీ బస్వరాజ్




సారయ్య గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొడెమొక్కులు చెల్లించుకొని, స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఆయనను ఈవో ఎల్.రమాదేవి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ స్వామివారి శేష వాస్యం, లడ్డూ ప్రసాదాన్ని ఎమ్మెల్సీ కి అందజేశారు.

## క్రైస్తవ సోదరులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, ప్రభాతవార్త:**

క్రైస్తవ సోదరులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ నియోజక వర్గంలో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పలు ప్రార్థనా మందిరాల్లో జరిగిన వేడుకల్లో ప్రభుత్వ విప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆన మాట్లాడుతూ యేసుక్రీస్తు ఆశీస్సులతో లోక కల్యాణం జరిగి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామని అన్నారు. సాటి మనుషుల మధ్య ప్రేమ, సమాజ శాంతి యేసు క్రీస్తు మానవాళికి గొప్ప బోధన అందించారన, యేసు చూపిన మార్గంలో నడిచి సమాజంలో శాంతి నెలకొల్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల విభజన సరికాదు

**- నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి**

**- వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ డిమాండ్**

**వేములవాడ, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులను రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులుగా విభజించడం సరికాదని, ఆ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని టియుడబ్ల్యూజె హెచ్ 143 వేములవాడ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ రాష్ట్ర ప్రభుత్వాన్ని గురువారం ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ప్రభుత్వం చేసిన జీవో నెంబర్ 252ను సవరించి, డెస్క్‌ల్లో పని చేస్తున్న జర్నలిస్టులకూ అక్రిడిటేషన్ కార్డులు జారీ



చేయాలని కోరారు. అలాగే డెస్క్ జర్నలిస్టులకు బస్ పాసుల అంశంపై సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీడియా రంగంలో రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు ఇద్దరు వర్కింగ్ జర్నలిస్టుల కిందకే వస్తారని తెలిపారు. అలాంటి వారిని విభజించడం సమంజసం కాదన్నారు. ఒకరిని ఎక్కువగా, మరొకరిని తక్కువగా చూసేలా మీడియా అకాడమీ, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం తగదన్నారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వబోమని, మీడియా కార్డుల పేరుతో కొత్త కార్డులు జారీ చేస్తామని చెప్పడం సరికాదన్నారు. ఇది డెస్కట జర్నలిస్టులను రెండో తరగతి పౌరులుగా చూడటమేనని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న అక్రిడిటేషన్ హక్కును హరించడం తగదన్నారు. ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు భవిష్యత్‌లో ప్రభుత్వం ఇవ్వాలనుకుంటున్న ఇండ్ల స్థలాల కేటాయింపుల విషయంలో స్క్రీనింగ్ చేసేందుకు ఈ విభజన అన్న అనుమానాలు జర్నలిస్టుల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జర్నలిస్టులకు అన్ని విధాల సంక్షేమ ఫలాలు అందించి జర్నలిస్టు పక్షపాతిగా సేవలించారని గుర్తు చేశారు. ఈ నెల 27న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్, రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ పిలుపు మేరకు జర్నలిస్టుల హక్కుల కోసం ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రెస్ అకాడమీ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టి జీవో 252ను సవరించి, జర్నలిస్టుల హక్కులను కాపాడాలని, లేని పక్షంలో జిల్లా, మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. జర్నలిస్టులంతా ఈ ఆందోళనల, నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సుడా చైర్మన్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

క్రిస్మస్ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నగరంలోని



పలు చర్చిలను గురువారం సందర్శించారు.ముందుగా సిఎస్ఐ చర్చిలో జరిగిన వేడుకలలో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.క్రిస్మస్ కేక్ కట్ చేసి పాస్టర్ కు తినిపించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి యేసు క్రీస్తు ఆశీర్వాదం ఇవ్వాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.క్రిష్టియన్ ల అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు.

## క్రైస్తవ పేదలకు దుప్పట్లు పంపిణీ

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పోచంపల్లి గ్రామంలో గురువారం క్రిస్మస్ పండుగ వేడుక సందర్భంగా గ్రామంలోని చర్చిలో పేద మహిళలకు సావనపల్లి విమల రాజయ్య( విద్యుత్ శాఖ ఉద్యోగి, వెల్ది లైన్మెన్) దంపతుల కూతుర్లు సహస్ర, శ్రీనిజ ఆధ్వర్యంలో రూ. 5 వేలు విలువ గల దుప్పట్లను పంపిణీ చేశారు. పేద ప్రజలకు క్రిస్మస్ పండుగ వేడుక సందర్భంగా తమవంతుగా ఆర్థిక సహాయంగా కుల మతాలకు అతీతంగా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉండాటి అంజయ్య, విద్యుత్ శాఖ ఉద్యోగి జంగం అజయ్, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయి జయంతి వేడుకలు గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించి, వాజపేయి చిత్రపటానికి నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్ లు మాట్లాడుతూ వాజపేయి గొప్ప కవిగా, దేశభక్తుడిగా, దేశం కోసం



అహర్నిశలు శ్రమించి దేశం కోసం సేవ చేసిన మహనీయులు, రాజకీయ నాయకులలో అజాత శత్రువుగా పేరుగాంచిన అటల్ జీ అని కొనియాడారు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయని, పార్టీలు ఏర్పడతాయి, కనుమరుగవుతాయి కానీ దేశం మాత్రం శాశ్వతంగా ఉంటుందని అటల్ జీ అన్నారని గుర్తు చేశారు. అణు పరీక్షలు చేయొద్దని అమెరికా లాంటి దేశాలు హెచ్చరించిన అణు పరీక్షలు చేసి దేశ సత్తాని ప్రపంచ దేశాలకు చూపించారని, పాకిస్థాన్ పై 1999లో కార్గిల్ యుద్ధంలో వాజపేయి హయాంలో గెలిచామని, భావితరాలకు అటల్ జీ జీవితం స్ఫూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కైలాసకొటి గణేష్, రాజేష్ ఠాకుర్, మాచనపల్లి ఉప సర్పంచ్ రమేష్ యాదవ్, తదితర బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**-- హుజురాబాద్ లో...**

మాజీ ప్రధాని, స్వర్గీయ వాజ్ పాయ్ జయంతి వేడుకలు గురువారం హుజురాబాద్ పట్టణంలోని చౌరస్తా వద్ద బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్ పాయ్ గొప్ప కవిగా, దేశభక్తుడిగా, దేశం కోసం అహర్నిశలు శ్రమించి దేశం కోసం కష్టపడ్డ మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, పట్టణ మాజీ కౌన్సిలర్ పైళ్ళ వెంకట్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శనం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**
యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శనమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. క్రిస్మస్ పండగను పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణ కేంద్రంలో భేతేల్ చర్చి, న్యూ బలివర్ చర్చి, కావునేంట్లో చర్చి, కలవేరి చర్చి, సిఎస్ఐ చర్చిలో గురువారం ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి వ్యక్తి సన్మార్గంలో భక్తి భావనతో నడవాలన్నారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో



జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమని తెలిపారు. ఈ పండుగను క్రైస్తవులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 7,000 చర్చిలకు పండుగ ఖర్చుల నిమిత్తం మొత్తం 33 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. ప్రతి చర్చికి 30 వేల రూపాయల చొప్పున నిధులన మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూగిల్లా మల్లయ్య, బూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఆకుల మహేందర్, కటికనపల్లి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు.

# మనుధర్మ శాస్త్ర ప్రతుల దహనానికి యత్నం అడ్డుకున్న పోలీసులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**
అశాస్త్రీయమైన మనుధర్మ శాస్త్రాన్ని నిషేధించాలని, ఈ దేశ బహుజన సామాజిక వాదులంతా మనువాదాన్ని ఈ దేశ మట్టిలోనే పాతరేయాలని పిలుపునిస్తూ 1927 డిసెంబర్ 25న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ మను ధర్మ శాస్త్రాన్ని మహారాష్ట్రలోని రాయగడ్ జిల్లాలో వేలాది మంది దళిత బహుజనలతో కలిసి దగ్ధం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం ముందు కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, టిపిఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్రానికి సంబంధించిన ప్రతులను



దహనం చేసేందుకు యత్నించారు. దీంతో పెద్దపల్లి ఎస్ఐలు జె.లక్ష్మణ రావు, బుద్దె మల్లేష్ అక్కడికి చేరుకొని అడ్డుకున్నారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, టిపిఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ దేశంలో కుల అసమానతలకు కారణం మనుస్మృతే కారణమన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్‌తోనే దేశానికి ప్రమాదమన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సి న బాధ్యత దేశంలోని ప్రతి పౌరుడిపై ఉందన్నారు. మనుస్మృతిని మట్టిలో పాతరేయాలని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కమిటీ మాజీ మెంబర్ కొంకటి లింగమూర్తి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మోదుంపల్లి శ్రవణ్, నాయకులు కుమ్మరి నవీన్, పులిపాక రవీందర్, కుమ్మరి స్వర్ణ ప్రకాష్, శివాజీ, ఇమ్రాన్ తదితరులున్నారు.

# దేశం కోసం అంకిత భావంతో సేవ చేసిన వాజ్‌పేయి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**
దేశం కోసం అంకిత భావంతో సేవ చేసిన మహా నాయకుడు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు బుధవారం గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో బిజెపి లక్ష్మి నగర్ మండల అధ్యక్షుడు ఉరకొండ అపర్ణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో బిజెపి రామ గుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పాల్గొని అటల్ బిహారీ వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కవిగా, వక్తగా, రాజకీయ నాయకు



డిగా ఆయనకు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, రాజకీయాల్లో విలువలు, నిజాయితీ, ప్రజాసేవకు ప్రతీకగా ఆయన నిలిచారని తెలిపారు. ప్రధానిగా ఉన్న సమయంలో గ్రామీణ రహదారులు, జాతీయ రహదారి అభివృద్ధి, స్వర్ణ చతుర్భుజి వంటి పథకాలతో దేశ అభివృద్ధికి బలమైన పునాది వేశారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అందరి గౌరవం పొందిన నాయకుడు అటల్ జీ అని పేర్కొన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి యువతకు మార్గదర్శకమని, ఆయన చూపిన మార్గంలోనే బిజెపి పార్టీ దేశాన్ని ముందుకు తీసుకెళ్తోందని సంధ్యారాణి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, సీనియర్ నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్, సులువ లక్ష్మీనరయ్య, పిడుగు కృష్ణ, మచ్చ విశ్వాస్, కుమ్మరి మల్లేష్, అందె రాజ్ కుమార్, పంగ రవి, అంకరి భరత్, మాదరబోయిన రాకేష్, గంగరాజు, మీస వికాస్, జక్కుల పద్మ, వంశీ, ఏరుకొండ తిరుపతి, హనుమాన్ల వెంకటేష్, కళ్యాణ్, జక్కుల ప్రవీణ్, బుంగ మహేష్ తదితరులున్నారు.

## బీదలకు క్రిస్మస్ కానుకలు..

**గోదావరిఖని ,ప్రభాత వార్త: .**
...ఇంద్రానగర్ పరిధిలోని వీ ఫర్ క్రైస్ట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని స్వచ్ఛంద సేవా భావంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో పేద, నిరుపేద విదవరాలకు ప్రత్యేకంగా చీరలను బహుమానంగా అందజేసి, భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బైబిల్‌లోని వాక్యాన్ని ఉదహరిస్తూ, దేవుడు లోకాన్ని ఎంతగానో ప్రేమించి తన ప్రియ కుమారుడైన యేసుక్రీస్తును



లోకానికి పంపినట్లు, అదే ప్రేమను సమాజంలోని అణగారిన వర్గాలపై చూపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని నిర్వాహకులు తెలిపారు. బీదలు, విదవరాలను ఆదరించడానే బైబిల్ సందేశానికి అనుగుణంగానే ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు, ఆధ్యాత్మిక సందేశాలు నిర్వహించగా, పేదల ముఖాల్లో చిరునవ్వులు పూయించేలా కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమాన్ని వీ ఫర్ క్రైస్ట్ మినిస్ట్రీస్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పాస్టర్ జె. దేవ వర కుమార్, జె. సంధ్యా రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. సేవా భావంతో కూడిన ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని స్థానికులు ప్రశంసించారు. క్రిస్మస్ అంటే కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, అవసరంలో ఉన్నవారికి చేయూతనివ్వడమే అసలైన సందేశమని నిర్వాహకులు స్పష్టం చేశారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన అపర్ణ

**సుల్తానాబాద్, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతను సుల్తానాబాద్ పట్టణానికి చెందిన పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షురాలు పల్లా అపర్ణ సురేష్ దంపతులు గురువారం హైదరాబాదులోని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కార్యాలయంలో చైర్మన్ కల్వ సుజాతను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.



# పెద్దపల్లి వార్త

## వాజ్ పేయి జయంతి వేడుకలు



**రామగిరి, ప్రభాతవార్త:**
మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి అని బిజెపి నాయకులు అన్నారు. వాజ్ పేయి జయంతి వేడుకలు గురువారం బిజెపి రామగిరి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు వాజ్ పేయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, అనంతరం కేక్ కట్ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తొట్ల రాజు, ఉపాధ్యక్షులు నాంసాని మహేష్, టౌన్ ప్రెసిడెంట్ చిద్దరాల శివ, బిజెవైఎం వైస్ ప్రెసిడెంట్ గసిరెడ్డి నాగరాజ్, జనరల్ సెక్రటరీ ముక్కెర మణికంఠ, బిజెపి సీనియర్ నాయకులు కలికోట రమణచారి, చెల్కల ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**రామగిరి, ప్రభాతవార్త:**
కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధి సుభాష్ నగర్‌కు చెందిన కుందారపు సమ్మయ్య నిరుపేద కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి పటేల్ ఆధ్వర్యంలో రూ. 2వేల ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులను అందజేశారు. సమయ్య వ్యవసాయ ఆధారమైన ఎద్దు మరణించగా, ఈ ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, దాసరి రమేష్, కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ భూంపెల్లి రాజన్న, కోలేటి శ్రీనివాస్, నాయకులు భూంపల్లి మొండయ్య, పెంద్యాల మల్లక్క, శివరామకృష్ణ, బండి రాయలింగు, సామీ, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, సభ్యులు దండె తిరుపతి, చెన్నోజు చంద్రశేఖర్, కుక్క ప్రసాద్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఖని లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**గోదావరిఖని ,ప్రభాతవార్త: .**
స్థానిక బెతేల్ దర్శన సంఘం (బీడీఎస్ చర్చ్) ఆధ్వర్యంలో 7బీ కాలనీ, విట్టల్ నగర్‌లో క్రిస్మస్ పండుగ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా తీసుకుని పనిచేస్తోందని, క్రైస్తవ మైనారిటీల సంక్షేమం కోసం కూడా పలు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. పేదల అభ్యున్నతి, సామాజిక న్యాయం, సమానత్వమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. అనంతరం ఆయన చర్చ్ ప్రాంగణంలో కేక్ కట్ చేసి, సంఘ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ సందేశం ప్రతి ఒక్కరి హృదయంలో ప్రేమను, పరస్పర గౌరవాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీడీఎస్ చర్చ్ దైవజనులు, పాస్టర్ డిలైట్, పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని విశ్వాసులకు వివరించారు. రామగుండం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్, గాజుల కిరణ్, డేవిడ్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. భక్తి గీతాలు, ప్రార్థనలు, సందేశాలతో సాగిన ఈ వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో హాజరైన సంఘ సభ్యులు, విశ్వాసులు ఆనందోత్సాహాలతో క్రిస్మస్ వేడుక లను నిర్వహించారు. ఈ కార్యక్రమం సమాజంలో ఐక్యతకు ప్రతీకగా నిలిచి, క్రిస్మస్ పండుగ యొక్క నిజమైన ఆత్మను చాటిచెప్పిందని పేర్కొన్నారు

# ప్రతి హిందువు భగవద్గీత నేర్చుకోవాలి

**భారతీయ సంస్కృతి చాలా గొప్పది**

చొప్పదండి ప్రభాతవార్త,

ప్రతిహిందువు భగవద్గీత నేర్చుకోవాలని మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జి ఆర్ స్వామి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయాన్ని ఆయన సందర్శించి ప్రవచనం నిర్వహించారు ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు పుష్పాలను జల్లుతూ స్వాగతం పలుకగా వేద పండితులు పంచాంగ కర్త జగన్నాథం విష్ణువర్ధనాచార్యులు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవ్య కుమారులు పూర్ణ కుంభంతో స్వాగతం సుమాంజలు పలికారు ఈ సందర్భంగా ఆలయంలోని అమ్మవార్లను ఆయన దర్శించుకుని ఆధ్యాత్మిక చింతన ప్రవచనాలను భక్తులకు వివరించారు రామాయణంలోని ప్రధాన ఘట్టాలలోని అంశాలను భక్తులకు చక్కగా



వివరించి చెప్పారు అమృతం సీత గుణం హనుమంతుని కర్తవ్యం తదితర అంశాలపై క్షుణ్ణంగా వివరించారు ప్రతి హిందువు భగవద్గీతను నేర్చుకోవాలని 700 శ్లోకాలలో రోజుకు రెండు శ్లోకాల ను నేర్చుకుంటే ప్రయోజనం ఉంటుందని అన్నారు చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో వీటిని నిర్వహిస్తున్నారని వీటిని భక్తులు వినియోగించుకోవాలని కోరారు చరవాణి ద్వారా మంచిని నేర్చుకోవాలని చెడును వదిలిపెట్టాలని తెలిపారు భారతీయ హిందూ సంస్కృతి ప్రపంచంలోనే చాలా గొప్పదని మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారుఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి ఆలయం కు అనుబంధంగా కొనసాగుతున్న జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు బృందాలు గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రముఖ



పుణ్యక్షేత్రాలలో సేవలను అందించడంతో వారికి ప్రశంస పత్రాలను అందజేసి ఆశీర్వాదం అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ వికాస తరంగాన్ని రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమా రెడ్డి మాజీ వైస్ చైర్పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య పుల్యాల లక్ష్మారెడ్డి గుర్రం ఆనంద రెడ్డి కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తిప్పర్తి శ్రీనివాస్ కూర్మాచలం రత్నాకర్ ఎన్ ప్రేమ్ సాగర్ పలువురు జ్ఞాన సరస్వతి సేవ సభ్యులు భక్తులు పాల్గొన్నారు భక్తులందరికీ ఆశీర్వచనాలను అందజేశారు ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు గాయకులు చీకట్లలచ్చయ్య ఆలపించిన భక్తి పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి

## పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

మల్యాల, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో అభివృద్ధి కోసం ఆంజనేయ భక్తుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో టిటిడి నుండి రూ, 35,19 కోట్ల నిధులను మంజూరుకు కృషి చేయడం పట్ల, గురువారం కొండగట్టు లో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి స్థానిక యువకులు, భక్తులుపాలాభిషేకం నిర్వహించారు, కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం కు వచ్చిన పవన్ కళ్యాణ్ శ్రీ స్వామివారిపై అమితమైన భక్తి నమ్మకం కలిగి, ఇక్కడ సౌకర్యాలకు టీటీడీ నుండి నిధులు



మంజూరు చేయించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా జైశ్రీరామ్ జై హనుమాన్,,, నినాదాలు చేశారు,

## జర్నలిస్టుల హక్కులను దెబ్బ తీసేలా రాష్ట్ర ప్రభుత్వ తాజా నిబంధనలు

**అక్రిడిటేషన్ గుర్తింపు కార్డు మాత్రమే కాదు**

**స్వేచ్ఛ, భద్రత, వృత్తి గౌరవానికి గుర్తింపు**

**ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252ను**

**సవరించి జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలి**

**తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జర్నలిస్టుల హక్కులను దెబ్బ తీసేలా రాష్ట్ర ప్రభుత్వం అక్రిడిటేషన్‌పై తీసుకు వచ్చిన కొత్త నిబంధనలున్నాయని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ పేర్కొన్నారు. తాజా మార్గ దర్శకాల ప్రకారం కనీసం 10 సంవత్సరాల జర్నలిజం అనుభవం, నిర్దిష్ట జీత భత్యాలు, సంస్థ రిజిస్ట్రేషన్ పత్రాలు ఒకే మీడియా సంస్థలో నిరంతర సేవల ఆధారాలు వంటి షరతులు విధించడం ద్వారా కార్పొరేట్ మీడియా సంస్థల్లో పని చేసే కొద్ది మందికే అక్రిడిటేషన్ పరిమితం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులను రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులుగా విభజించడం సరికాదన్నారు. మీడియా రంగంలో



రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు ఇద్దరూ వర్కింగ్ జర్నలిస్టుల కిందికే వస్తారని తెలిపారు. అలాంటి వారిని విభజించడం సమంజసం కాదన్నారు. ఒకరిని ఎక్కువగా, మరొకరిని తక్కువగా చూసేలా మీడియా అకాడమీ, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం తగదని ప్రశ్నించారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వబోమని, మీడియా కార్డుల పేరుతో కొత్త కార్డులు జారీ చేస్తామని చెప్పడం సరికాదన్నారు. పోరాడి సాధించుకున్న అక్రిడిటేషన్ హక్కును హరించడం తగదన్నారు. ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు, భవిష్యత్తులో ప్రభుత్వం ఇవ్వాలనుకుంటున్న ఇండ్ల స్థలాల కేటాయింపుల విషయంలో స్క్రీనింగ్ చేసేందుకే ఈ విభజన అన్న అనుమానాలు జర్నలిస్టుల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెంబర్ 252ను సవరించి, డెస్క్‌ల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకూ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. అలాగే డెస్క్ జర్నలిస్టులకు బస్ పాస్‌ల అంశంపై సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్, రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మారుతి సాగర్ పిలుపు మేరకు జర్నలిస్టుల హక్కుల కోసం ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రెస్ అకాడమీ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఓ 252ను సవరించి జర్నలిస్టుల హక్కులను కాపాడాలని, లేనిపక్షంలో జిల్లా, మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జర్నలిస్టులంతా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా నగేష్

గంగాధర,ప్రభాత వార్త:

మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని గురువారం మధురానగర్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం అధ్యక్షునిగా ఉప్పరమల్యాల సర్పంచ్ ముద్దనగేష్, ఉపాధ్యక్షులుగా మధురానగర్, కాసారం, కొండాయపల్లి సర్పంచులు వేముల భాస్కర్, వేముల జ్యోతి దామోదర్, మల్యాల వినయ్ సాగర్, ప్రధాన కార్యదర్శిగా కొండన్నపల్లి సర్పంచ్ రేండ్ల శ్రీనివాస్, కోశాధికారిగా బూరుగుపల్లి సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్, కార్యదర్శులుగా లక్ష్మీదేవిపల్లి, కురిక్యాల, ర్యాలపల్లి, నారాయణపూర్ సర్పంచులు బాసవేణి శ్రీనివాస్, కడారి రేణుక కనకయ్య, దికొండ బాగ్య లక్ష్మీ మధు, లీగల్ సెల్ అడ్వైజర్స్ గా చర్లపల్లి (ఆర్ ), నాగిరెడ్డిపూర్ సర్పంచులు ఎట్టెకు కనకయ్య, గునుకొండ యశోద బాబు, గౌరవ అధ్యక్షులుగా తాడిజెర్రి, ఇస్లాంపూర్, సర్వారెడ్డిపల్లి సర్పంచులు రామిడి రాజిరెడ్డి, బొరాజు ప్రభాకర్ రెడ్డి, కరబూజ తిరుపతి గౌడ్ ను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే సత్యం అభినందించారు. సర్పంచులు ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

# చొప్పదండి వార్త



## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన సోన్నాకుల బాలరాజు అనే యువకుడు ప్రమాదవశాత్తు జారిపడి చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందగా, విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన పలు వాట్సాప్ గ్రూప్ సభ్యులు స్పందించారు, స్థానికంగా ఉన్న గ్రూపు సభ్యులతో పాటు విదేశాలలో ఉన్న 75 మందికి పైగా బాలరాజు మృతి పట్ల విచారణ వ్యక్తం చేస్తూ, అతని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని పంపించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు, ఈ మేరకు గురువారం ఫోన్ పే ద్వారా అందిన రూ, 60 100 లను స్థానిక హేరంబా యూత్ సభ్యులు, స్థానికులు కలిసి బాలరాజు కుటుంబ సభ్యులకు అందజేశారు, అకాల మృతి చెందిన బాలరాజు కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన దాతలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు,

## వాజ్‌పేయి జయంతి వేడుకలు

మల్యాల , ప్రభాతవార్త

భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి 101 జయంతి వేడుకలను మల్యాల మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు నిర్వహించారు, ఈ సందర్భంగా, వాజ్పేయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా, వాజ్పేయి అనేక అడ్డంకులను విపరీత పరిస్థితులను , పలు సవాల్ లను, రాజకీయ ఒత్తిళ్లను ధైర్యంగా ఎదుర్కొని దేశ ప్రధానమంత్రిగా కొనసాగారని పలువురు పేర్కొన్నారు, కార్యక్రమంలో మల్యాల మండల బిజెపి శ్రేణులు పాల్గొన్నారు

## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని హోలీ షాలోమి గాస్పియల్ ప్రేయర్ చర్చ్ మినిస్ట్రీస్ లో క్రిస్టమస్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు బిషప్ డాక్టర్ గుండేటి శాంతి కుమార్ ఆగ్నేష్ వయోల ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కేక్ కటింగ్ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా క్రిస్టమస్ ప్రాముఖ్యతను వివరించారు

## బ్యాటరీల దొంగతనాలు చేసిన దొంగల అరెస్ట్, 10 బ్యాటరీల రికవరీ

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన గోగులకొండ మహేష్, తిమ్మాపూర్ మండలం నల్గొండ గ్రామానికి చెందిన నరేష్ లు కలిసి చొప్పదండి మండలంలో పలు వాహనాల బ్యాటరీలు దొంగిలించడానికి ప్రయత్నం చేస్తుండగా వారిని పట్టుకొని కేస్ నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు వివరాలలోకి వెలితే భూపాలపట్నం కి చెందిన గోగులకొండ మహేష్ గతంలో జల్సాలకు అలవాటు పడి దొంగ తనాలు చేసి జైలుకి వెళ్ళి వచ్చి కరీంనగర్ లో పరిచయం అయిన అతని స్నేహితుని బావ నిషాని నరేష్ , నల్గొండ (గ్రామం), తిమ్మాపూర్ కు డబ్బులు అవసరం ఉంది అని మహేష్ తో తెలపగా నీ స్కూటీ తీసుకొని వస్తే నీకు డబ్బులు ఇస్తా అని చెప్పి నరేష్ తన స్కూటీ తీసుకోని రాగా నిన్నటి రాత్రి ఇద్దరు కలిసి ముందుగా గుమ్లాపూర్,కాట్నపల్లి,ఆర్నకొండ గ్రామాల్లో 5 బ్యాటరీలు దొంగిలించి వాటిని చొప్పదండి పట్టణం లోని స్క్రాప్ షాప్ యజమాని అనుమాండ్ల మల్లేశం కి అమ్మివేసి , భూపాలపట్నం రోడ్డు పక్కన నిలిపిన రెండు లారీ ల్లో 5 బ్యాటరీలు దొంగలించడానికి ప్రయత్నించగా దొంగలను లారీ డ్రైవర్ లు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.వారిని విచారించగా ముందుగా దొంగలించిన 5 బ్యాటరీలు స్క్రాప్ షాపు యజమానికి అమ్మినామని చెప్పగా మొత్తంగా 10 బ్యాటరీలు రికవరీ చేసి కేసులు నమోదు చేసి దొంగలను అరెస్ట్ చేసామని ఎస్ఐ నరేష్ రెడ్డి తెలిపినారు.

## గంజాయి సేవించి..జీవితాలను నాశనం చేసుకోవద్దు

**మద్యం మత్తులో వాహనాలను నడపవద్దు**

**మైనర్లకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు**

**న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి**

**వేములవాడ రూరల్, ప్రభాతవా**

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వేములవాడ రూరల్ ఎస్సై చల్లా వెంకటరాజం సూచించారు. ఈ మేరకు నెలాఖరున జరగబోయే న్యూ ఇయర్ వేడుకల సంధర్భంగా ఇప్పటినుంచే గ్రామాల్లో ప్రత్యేక నిఘా పెట్టామని గురువారం ఆయన ప్రభాతవార్తకు తెలిపారు. మైనర్లకు మద్యం విక్రయించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మద్యం మత్తులో వాహనాలు నడపకూడదని అలాంటివారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా సరే ఆకస్మిక తనిఖీ చేసి




పట్టుకుంటామన్నారు. గంజాయి విక్రయించేవారితో పాటు, సేవించ వారిపై ఉక్కుపాదం , గ్రామాల్లో ఎవరైనా గంజాయి సేవిస్తే వారిని వదిలిపెట్టేదిలేదన్నారు. యువత గంజాయికి బానిసై, విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్సై వెంకటరాజం కోరారు. ఈనెల 31న అర్ధరాత్రి అంతటా పెట్రోలింగ్ ను పటిష్టం చేశామని, చట్ట వ్యతిరేక కార్యకలపాలు చేసేవారు శిక్షర్హులు అవుతరాన్నారు. ప్రజలందరూ బాధ్యతాయుతంగా పోలీసులకు సహకరించాలని, వైన్ షాపులు నిర్ణీత సమయంలో మూసివేయాలని పేర్కొన్నారు. హద్దుమీరి వ్యవహరించే వారిపై డయల్ 100 లేదా 8712656417 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని చెప్పారు.

## వేములవాడ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**

వేములవాడ మున్సిపల్ కార్యాలయం పరిసర ప్రాంతం ప్రస్తుతం అధికారుల నిరక్ష్యాన్లికి నిదర్శనంగా మారింది. కార్యాలయం చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగాయి. పట్టణంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు మున్సిపల్ ప్రాంగణంలో వేయడంతో లక్షల రూపాయల విలువైన ఓపెన్ జిమ్ సామాగ్రి ఉపయోగం లేకుండా తుప్పు పట్టి పాడైపోతున్న పరిస్థితి నెలకొంది. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎంతో వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ జిమ్ పరికరాలు నిర్వహణ లేకపోవడంతో నాశనం



అవుతున్నాయి. తక్షణమే పిచ్చి మొక్కలను తొలగించి, ఓపెన్ జిమ్ సామాగ్రికి మరమ్మతులు చేపట్టి, శుభ్రత మరియు భద్రత చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## దేశాభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడు వాజ్ పేయి

**ప్రభాతవార్త కోనరావుపే**

దేశ అభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడు మాజీ ప్రధాని వాజ్ పేయి అని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ మిరియాల్ కార్ బాలాజీ అన్నారు గురువారం మండల కేంద్రంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించరు వాజ్ పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తనదైన శైలిలో భారతదేశ అభివృద్ధికి వాజ్ పేయి కొత్త బాటలు వేశారని కొనియాడారు. పోక్రాన్ అణు పరీక్షలతో అగ్రదేశాల వెన్నులో వణుకు పుట్టించిన పరాక్రమ యోధుడని, కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్‌ను మట్టికరిపించిన ఉక్కుమనిషి అని ప్రశంసించారు. గ్రామీణ సడక్ యోజన ద్వారా ప్రతి పల్లెకు రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు, విద్యా వైద్యం అందరికీ ఉచితంగా అందాలని బలమైన నిర్ణయాలు తీసుకున్న



మహానుభావుడని గుర్తుచేశారు. ఈ ,కౌన్సిల్ నెంబర్ గొట్టే రామచంద్రం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు పురుషోత్తం రావు ,జింక వెంకటి ,అబ్బస రాములు, సురేష్ పిల్లి వెంకటి ,మొతుకు మోహన్ , గిరిగట్టు దుర్గశంకర్, వెలుపల మహిపాల్, చల్ల జితేందర్ రెడ్డి, మల్లేశం ,మండలంలోని పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు

**చందుర్తి ప్రభాతవార్త**




భారతదేశ మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపే శత జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్ పేయి చిత్రపటానికి మండల బిజెపి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. మండల బిజెపి అధ్యక్షులు మొకిలే విజేందర్ మాట్లాడుతూ దేశంలో ఎన్నో సంస్కరణలు తెచ్చిన గొప్ప ప్రధాన మంత్రి అని కొనియాడారు, అనేక ఆర్థిక సంస్కరణలకు ఆజ్యం పోశాడన్నారు, విదేశీ విధానాలను గణనీయమైన మార్పులు తెచ్చాడన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు గంగరాజు, హనుమయ్య చారి, మట్కాం మల్లేశం, రాజశేఖర్, సిరికొండ తిరుపతి, అరవింద్, మిత్రిరాజు తదితరులు పాల్గొన్నారు.

### చందుర్తిలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ జన్మదిన వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త చందుర్తి మండల కేంద్రంలో మాజీ జెడ్పి చైర్పర్సన్ తుల ఉమా జన్మదిన వేడుకలను మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేకు కోసి వేడుకలను నిర్వహించారు, మాజీ ఎంపీపీ పెంటయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన తుల ఉమా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లింగంపల్లి రాజేందర్ గొల్లపల్లి హరిబాబు నాయకులు సతీష్ జలగం అజయ్, గొల్లం రాజు, లింగంపల్లి అంజి, లింగంపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులు అన్ని రంగాల్లో ముందుండాలి

**ప్రభాతవార్త కోనరావుపేట**



విశ్వబ్రాహ్మణులు అన్ని రంగాల్లో ముందుండాలని మాజీ ఎంపీటీసీవిశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు చందనగిరి గోపాల్ అన్నారు గురువారం మండలకేంద్రంలో పోతులూరి బ్రహ్మంగారి దేవాలయంలో మండల నూతనంగా ఎన్నుకోబడిన విశ్వబ్రాహ్మణప్రజాప్రతిథులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విశ్వబ్రాహ్మణులు కులవృత్తులతోపాటు అన్ని రంగాల్లముందుండాలని కులవృత్తులుఅంతరించిపోతున్నాయని ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులు అన్ని రంగాల్లో ఆదుకోవాలని కోరారు అనంతరం విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో సుద్దాల ఉపసర్పంచలు వెలిశాల శ్రీనివాస్. రామోజీసాయి. కాయితి కీర్తన. వార్డు సభ్యులు వడ్లూరి జనవ్వ. చందనగిరి శ్రీనివాస్. శ్రీరాముల శ్రీనివాస్ లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సత్తయ్య గ్రామఅధ్యక్షులు చందనగిరి లక్ష్మీ నర్సయ్య మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహచారీ జిల్లా ప్రచార కార్యదర్శి కోడిముంజ రాజు రాజ్ ప్రకాష్ రామకృష్ణ తిరుపతి మామిడిపెల్లి శ్రీను అశోక్ రవి దేవన్న శేఖర్ ఆంజనేయులు వెంకటేశం తదితరులువిశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త



## వేములవాడలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి



**వేడువేములవాడ టౌన్, ప్రభాతవార్త:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి ఆశన సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అలాగే వారి జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లయితే తెలిపారు. అలాగే సెంటర్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్గా ఎంపికైన రేగుల రాజ్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన ప్రభుత్వ ఉద్యోగి

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త**

:పోలీసులు పదేపదే సైబర్ నేరగాళ్ల పాడిన పడవద్దని, ఏపీకే ఫైల్, తెలియని యాప్స్ ను ఇన్స్టాల్ చేయొద్దని ఎన్నిసార్లు చెప్పినా కూడా, విద్యావంతులు మాత్రం మోసపోతుండగా, సైబర్ నేరగాళ్ల కాదేది మోసానికి అనర్హం అన్నట్లుగా ఘరానా సైబర్ నేరగాళ్ల వలలో పడి భారీ మొత్తంలో ఓ ప్రభుత్వ ఉద్యోగి డబ్బులు పోగొట్టుకున్న వైనం జిల్లాలో చోటుచేసుకుంది. వేములవాడక పట్టణానికి చెందిన ట్రాన్స్ కో ఉద్యోగి ఆవునూరు భాస్కర్ తన మొబైల్ ఫోన్లో ఏపీకే యాప్ ఓపెన్ చేయడంతో తన ఖాతా నుండి ఏకంగా 13 లక్షలు సైబర్ నేరగాళ్ల కాజేశారు. తన మొబైల్ ఫోన్ కు వచ్చిన ఏపీకే ఫైల్ ఓపెన్ చేయడం తో ఫోన్ హ్యాక్ చేసి తన బ్యాంకు ఖాతా లోని 13 లక్షలు పోగొట్టుకున్న తను మోసపోయానని గుర్తించాడు. భాస్కర్ ప్రస్తుతం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి ట్రాన్స్ కో లైన్ మెన్ గా పనిచేస్తున్నారు. ఈ సంఘటనపై భాస్కర్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా చదువుకున్న విద్యావంతులు అత్యాశకు పోకుండా పోలీసులు సూచిస్తున్న నియమాలు పాటిస్తే మోసగాళ్ల బారి నుండి బయటపడవచ్చు.

## వేములవాడలో పిచ్చి కుక్క భీభత్సం

**రాజన్న భక్తులతో పాటు పట్టణ ప్రజల పై దాడి!25 మందికి గాయాలు**

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**

వేములవాడ రాజన్న ఆలయానికి వచ్చిన భక్తులు, పట్టణవాసులపై పిచ్చి కుక్క విచక్షణారహితంగా దాడి చేసి తీవ్ర భయాందోళనకు గురిచేసింది. ఒక్కరోజులోనే సుమారు 25 మందిని కరిచి గాయపరిచిన ఘటన కలకలం రేపింది. దాడిలో గాయపడిన వారిని వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆలయ పరిసరాల్లో ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు నెలకొనడం భక్తులను భయబ్రాంతులకు గురిచేస్తోంది. పట్టణంలో పిచ్చి కుక్కల బెడదపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పిచ్చి కుక్కలను పట్టుకొని నియంత్రణ చర్యలు చేపట్టాలని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్‌టీపీసీ రామగుండం పరిశీలించిన స్వతంత్ర డైరెక్టర్లు

**గోదావరి ఖని, ప్రభాత వార్త: ..**

.. ఎన్‌టీపీసీ లిమిటెడ్‌కు చెందిన స్వతంత్ర డైరెక్టర్లు గురువారం ఎన్‌టీపీసీ రామగుండంను సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యకలాపాలు, సస్టైనబిలిటీ (స్థిరమైన అభివృద్ధి) కార్యక్రమాలు, సమాజాభివృద్ధి చర్యలపై సమగ్రంగా సమీక్షించారు. సందర్శనలో భాగంగా డైరెక్టర్లు ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్రాజెక్ట్, రామగుండం యూనిట్-7, తెలంగాణ ప్లాంట్లను పరిశీలించారు. అలాగే రామగుండం హెరిటేజ్ సెంటర్ను సందర్శించి, సంస్థ చరిత్ర, అభివృద్ధి ప్రస్థానంపై అవగాహన పొందారు. ప్లాంట్‌లలో



అమలు చేస్తున్న ఆధునిక సాంకేతిక విధానాలు, అధిక ఉత్పాదకత, భద్రతా ప్రమాణాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలపై డైరెక్టర్లు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎన్‌టీపీసీ రామగుండం టౌన్‌షిప్ను సందర్శించిన డైరెక్టర్లు, అక్కడి మౌలిక వసతులు, ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించారు. అలాగే ఆయుష్ వటికాలో నిర్వహించిన వృక్షారోపణ కార్యక్రమంలో పాల్గొని, పర్యావరణ సంరక్షణకు ఎన్‌టీపీసీ కట్టుబాటును మరోసారి చాటిచెప్పారు. ఈ సందర్శన ద్వారా విద్యుత్ ఉత్పత్తితో పాటు పర్యావరణ పరిరక్షణ, సమాజాభివృద్ధి లక్ష్యాలతో ఎన్‌టీపీసీ ముందుకు సాగుతున్న విధానాన్ని డైరెక్టర్లు ప్రశంసించారు. స్థిరమైన అభివృద్ధి దిశగా ఎన్‌టీపీసీ చేపడుతున్న చర్యలు ఇతర ప్రభుత్వ రంగ సంస్థలకు ఆదర్శంగా నిలుస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

# మంథని వార్త

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట



**మధూకర్ ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండలం ఖమ్మంపల్లి, జిల్లలపల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గురువారం పరామర్శించారు. ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కెక్కర్ల చిలుకమ్మ, జిల్లలపల్లి గ్రామానికి చెందిన గడ్డం చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, నివాళి అర్పించారు. ఆయన వెంట ఖమ్మంపల్లి సర్పంచ్ నక్క రాజేశ్వరీ రాజయ్య, మాజీ ఎంపిపి అత్తె చంద్రమోళి, ఉప సర్పంచ్ కారుకూరి సతీష్, మాజీ సర్పంచ్ జక్కుల సదయ్య గౌడ్, మంథని మాజీ జడ్పిటిసి తగరం శంకర్ లాల్, బిఆర్ఎస్ నాయకులు బొల్లంపల్లి రమేష్ గౌడ్ తదితరులున్నారు.

## రామగుండంలో అభివృద్ధి పేర కూల్చివేతలు తగదు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

రామగుండంలో అభివృద్ధి పేర కూల్చివేతలు తగదని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. ఇటీవల గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో అభివృద్ధి పేర సిరి శెట్టి మల్లేష్ ఇంటిని కూల్చివేయగా వారు పోరాటానికి దిగారు. జీవనాధారమైన ఇల్లును కూల్చివేయడంతో మల్లేష్ అతని కుటుంబంతో సహా అదే ప్రదేశంలో టెంట్ వేసుకుని న్యాయ పోరాటానికి దిగారు. ఈ పోరాటానికి సంఘీభావంగా గురువారం బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి సంధ్యారాణి అక్కడికి చేరుకొని తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, రామగుండం ఎమ్మెల్యే మల్లేష్ కుటుంబానికి ఆధారమైన ఇల్లును కూల్చివేసి వారిని రోడ్డుమీదికి తీసుకొచ్చారని తీవ్రంగా విమర్శించారు. అభివృద్ధి అంటే నిర్మాణాలు జరగాలి కానీ కూల్చివేతలే ఎజెండాగా పెట్టుకుని ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం కాదని అన్నారు. రామగుండం ప్రజల పరిస్థితి కనకపు సింహాసనం మీద శునకాన్ని కూర్చోబెట్టినట్టుగా మారిందని వ్యాఖ్యానించారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించినా వారినే రకరకాలుగా వేధిస్తూ శునకానందం పొందుతున్నారని మండిపడ్డారు. రామగుండంలో ప్రజలంతా భయభ్రాంతులకు గురయ్యేలా వారి పాలన సాగుతోందని ఆరోపించారు. మల్లేష్‌కు తక్షణమే న్యాయం చేయాలని, కూల్చివేసిన అదే స్థలంలో మళ్లీ షాపు, ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.




లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, గుండబోయిన భూమయ్య, సీనియర్ నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్, సులువ లక్ష్మీనరయ్య, పిడుగు కృష్ణ, మచ్చ విశ్వాస్, కుమ్మరి మల్లేష్, అందె రాజ్ కుమార్, పంగ రవి, అంకరి భరత్, మాదరబోయిన రాకేష్, గంగరాజు, మీస వికాస్, జక్కుల పద్మ, వంశీ, ఏరుకొండ తిరుపతి, హనుమాన్ల వెంకటేష్, కళ్యాణ్, బుంగ మహేష్ తదితరులున్నారు.

## స్వామి సన్నిధిలో లయన్స్ క్లబ్ సేవలు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**




... శ్రీరామ పాదక్షేత్రంగా పేరుగాంచిన రాముని గుండాలా కొండపై వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, కొండ క్రింద గల శ్రీ మహా గణపతి ఆలయాల్లో ఈ నెల 30న జరగనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవాలను పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం లయన్స్ క్లబ్ రామగుండం చేపట్టింది. స్వామి దర్శనానికి వచ్చే భక్తులు సేద తీరేందుకు స్వామి సన్నిధిలో నాలుగు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేసింది. క్లబ్ రామగుండం అధ్యక్షులు లయన్ ఎల్లప్ప, ప్రధాన కార్యదర్శి లయన్ ముదతలపల్లి సారయ్య, కోశాధికారి లయన్ రాజేంద్రకుమార్, జోన్ చైర్మన్ లయన్ పి. మల్లికార్జున్, రీజన్ చైర్మన్ లయన్ డాక్టర్ కె. రాజేందర్, జీఎంటీ లయన్ బంక రామస్వామి, లయన్ ముత్తార్, లయన్ గంగాధర్, అడ్మినిస్ట్రేషన్ లయన్ తిలక్ చక్రవర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ సేవలు అందించబడ్డాయి. ఆలయ కమిటీ సభ్యులు వీరుకొండ రవీందర్, మేడి తిరుపతి, కట్కూరి నరేష్, ప్రసాద్, మహేందర్ రెడ్డి లు లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ముక్కోటి ఏకాదశికి భారీగా తరలివచ్చే భక్తులకు ఈ సదుపాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వారు తెలిపారు.

## ఏసు ప్రభువు బోధనలు ప్రపంచానికి మార్గం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త**



ఏసు ప్రభువుబోధనలు ప్రపంచానికి మార్గం చూపాయని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. క్రిస్మస్ పండగను పురస్కరించుకొని పట్టణంలోని భేతేల్ గ్లోబల్ చర్చిలలో గురువారం రోజున క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి వ్యక్తి సన్మార్గంలో భక్తి భావనతో ప్రార్థనలు చేయాలని సూచించారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి వాటిని ప్రతి ఒక్కరూ ఆదర్శప్రాయమని, ఆచరించాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 7 వేల చర్చిలకు పండుగ ఖర్చుల నిమిత్తం ఒక్కో చర్చికి మొత్తం 33 కోట్ల 30 వేల చొప్పున కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుని విగ్రహం ఆవిష్కర ణ

**ముత్తారం, ప్రభాతవార్త:**



వ ఋ తా్త ం౦ ం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సింగరేణి రిటైర్డు ఉద్యోగి కీర్తిశేషులు దుండే రాజేశం విగ్రహాన్ని బుధవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆవిష్కరించారు. దుండే రాజేశం ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుటుంబ సభ్యులు మచ్చుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేశం విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం రాజేశం గుండెపోటు మరణించారని, రాజేశం మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. సీనియర్ నాయకున్ని కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతోపాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, 2డెరెక్టర్లు బుచ్చం రావు, సర్పంచ్ సిలివేరు జ్యోతి లక్ష్మణ్, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ, ఉప సర్పంచ్ దొంతుల రాకేష్, నాయకులు గోవిందుల ఆనంద్, దుండె రాజేందర్, దుండె రాజయ్య, దుండె మహేష్ తదితరులున్నారు.

## రాజేశం ప్రథమ వర్ధంతి

**ముత్తారం, ప్రభాతవార్త:**



మచ్చుపేట గ్రామానికి చెందిన ఐఎన్‌టియుసి నాయకుడు, సింగరేణి రిటైర్డు కార్మికుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుండె రాజేశం ప్రథమ వర్ధంతిని కుటుంబ సభ్యులు గురువారం నిర్వహించారు. మచ్చుపేట గ్రామ సమీపంలో రాజేశం విగ్రహాన్ని కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజేశం విగ్రహానికి ఐఎన్‌టియుసి నాయకులు ఎన్.జి రాజు, నాయక్, ఉయ్యాల కుమార్ గౌడ్, మాజీ ఎంపిపి, లక్కారం సర్పంచ్ అత్తె చంద్రమోళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోవిందుల ఆనంద్‌తోపాటు కుటుంబ సభ్యులు దుండె వెంకటేష్, నరెడ్ల రమేష్, దుండె తిరుపతి, రాజయ్యతోపాటు సిఐటియు నాయకులు మార్త సతీష్ తదితరులు పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించి నివాళి అర్పించారు.

## జీడీకే సీఎంను పరిశీలించిన జనరల్ మేనేజర్ దేవేందర్

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**



సింగరేణి రామగుండం ఏరియా-1 పరిధిలోని జీడీకే కంటిన్యూయస్ మైనర్ ను జనరల్ మేనేజర్ (ప్రాజెక్టు ప్లానింగ్) జీ. దేవేందర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా క్వారీ ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని సమగ్రంగా తనిఖీ చేశారు. గనిలోని ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు నాణ్యత, అలాగే బొగ్గు మండకుండా తీసుకొనేందుకు చేపడుతున్న చర్యలును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పనుల నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉండేలా అవసరమైన సూచనలు అధికారులకు అందించారు. ఈ తనిఖీలో గని ప్రాజెక్టు అధికారి డి. రమేష్, అఫీషియేటింగ్ మేనేజర్ పొనుగోటి శ్రీనివాస్, సీనియర్ సర్వే అధికారి దీటి చంద్రమోళి, ప్రాజెక్టు ఇంజనీర్ పి. రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో నాణ్యత, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, గనుల్లో ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని జనరల్ మేనేజర్ సూచించారు. సంస్థ ప్రయోజనాలతో పాటు కార్మికుల భద్రతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారంలో నూతన సర్పంచ్ సుదాటి రవీందర్‌రావు గురువారం ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గత రెండు సంవత్సరాలుగా ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ లోపించిందని, రవీందర్ రావు గ్రామ పారిశుద్ధ్య కార్మికులచే డ్రెనేజీల్లో పూడిక తీతతోపాటు రోడ్డు కు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో తొలగించారు. ప్రతి రోజూ పారిశుద్ధ్య కార్మికులతో వాడవాడలా పారిశుద్ధం పనులను ముమ్మరం చేయించారు.గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రేణుక ఎల్లమ్మ పండుగకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఆహ్వానం

బుగ్గారం ప్రభాతవార్త:

బుగ్గారం మండల కేంద్రంలో ఈ నెల 26 నుంచి 30 తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ రేణుక ఎల్లమ్మ పండుగకు హాజరుకావాలని కోరుతూ గురువారం బుగ్గారం గ్రామ గౌడ సంఘ సభ్యులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌడ సంఘ ప్రతినిధులు పండుగ విశేషాలను వివరించి, సంప్రదాయబద్ధంగా జరుగనున్న కార్యక్రమాల్లో పాల్గొని గ్రామ ప్రజలకు ఆశీర్వచనాలు అందించాలని కోరారు. దీనికి స్పందించిన కొప్పుల ఈశ్వర్ ఆహ్వానాన్ని ఆనందంగా స్వీకరించి,



అవకాశం మేరకు పండుగకు హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు మూల శ్రీనివాస్, పొన్నం సత్తన్న, పొన్నం శంకర్, బిసగోని తిరుపతి, బుర్ర లింగన్న, అన్నపురం నారాయణ లతో పాటు పలువురు గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని వివిధ గ్రామాల్లోని చర్చిలలో క్రిస్టమస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, క్రీస్తు పుట్టుక గూర్చి క్లుప్తంగా వివరించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాస్టర్లు ప్రకాష్, మహేష్, ఇమ్మానుయేలు, నోవాహు, జోసఫ్ శ్రీనివాస్, జెకర్యా,



దేవ దత్తం, దేవిడ్, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ

పెగడపల్లి, ప్రభాతవార్త



మండలంలోని నరసింహుని పేట వాయిస్ ఆఫ్ లవ్ చర్చిలో క్రిస్మస్ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజమణి మల్లారెడ్డి, చర్చి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎజ్రా మల్లేశం, అబ్రహం దీపా శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలను మండల శాఖ బిజెపి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మరిపెల్లి సత్యం, మండలాధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి, నాయకులు గంగుల కొమురెల్లి, చింత కింది అనసూయ తదితరులు ఉన్నారు.

## అక్కపెల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయంలో చోరీ. 2.08 కిలోల వెండి ఆభరణాలు అపహరణ

. ధర్మపురి, ప్రభాతవార్త.



ధర్మపురి శివారులో గల శ్రీ అక్క పెల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడి వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లారు. రాత్రి వేళలో దుండగులు ఆలయం డోర్స్ కు వేసిన తాళాన్ని పగలగొట్టి లోనికి వెళ్లారు. దేవాలయంలో లింగం చుట్టూ వెండితో బిగించిన 2 కిలోల పానపట్ట తోపాటు 8 గ్రాముల వెండి ముఖ కవచాన్ని ఎత్తుకెళ్లారు. ఉదయం వేళలో అర్చకులు ఆలయానికి వెళ్లగా చోరీ జరిగినట్టు గమనించారు. దాంతో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ఈవో శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసుకున్నారు. జగిత్యాల డిఎస్పి రఘు చందర్, ధర్మపురి సిఐ రాం నృసింహారెడ్డి, ఎస్ఐ మహేష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అలాగే పూజారి తో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేలిముద్ర నిపుణులు చేరుకొని నిందితుల వేలిముద్రలను సేకరించారు. దేవాలయంలో చోరీ జరిగినట్టు తెలియగానే స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

## ఆటో కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త

:ఆటో కార్మికుల సంక్షేమం ను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని సర్పంచ్ జలగం అరవింద్ రావు ఆరోపించారు. మండలంలోని కొలనూరు లో చెల్మెడ ఆరోగ్య ప్రమాద బీమా కార్డులు స్థానిక ఆటో కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆటో కార్మికుల సంక్షేమ కోసం కృషి చేస్తామని హామీలిచ్చి, గద్దెనెక్కిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులను విస్మరించిందన్నారు. ఆటో కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ ఎస్ వేములవాడ ఇన్చార్జి చెల్మెడ నరసింహారావు ఆటో కార్మికులకు ప్రమాద బీమా చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా స్థానిక ఆటో కార్మికులకు కార్డులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బిట్ల బాబు, ఆటో యూనియన్ నాయకులు మహ్మద్ నాయుమ్, కార్మికులు పాల్గొన్నారు. ఘనంగా క్రిస్మస్ వేడుకలు కులనూరు గ్రామపంచాయతీ ఆవరణలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిరూపించినట్లు సర్పంచ్ జలగం అరవిందరావు తెలిపారు. క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకొని కేకులు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు, నాయకులు పాల్గొన్నారు..

## ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ముందుకు సాగాలి

చందుర్తి ప్రభాతవార్త



ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని, పాపుల పాప విమోచనకే క్రీస్తు మానవ రూపమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని ఎన్గల్, చందుర్తి, మూడపల్లి తదితర గ్రామాల్లో సువార్త ప్రార్థన మందిరం(జీపీఎస్)లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో విప్ ముఖ్య అతిథిగా హాజరై క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపులను సైతం క్షమించమనే త్యాగశీలత, ఓర్పు, సహనం, మానవ సమాజానికి క్రీస్తు చూపిన అత్యద్భుతమైన అహింసా, శాంతి మార్గమని వివరించారు. క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగితే ప్రతి ఒక్కరూ సుభిక్షంగా ఉంటారన్నారు క్రైస్తవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని యేసు క్రీస్తును ప్రార్థించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి, చర్చి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. చిన్నారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జీపీఎస్ వ్యవస్థాపకులు, దైవజనులు గోలి నర్సింహారెడ్డి, పాస్టర్ గోలి అరుందాస్, సర్పంచ్ లు పులి సత్తయ్య, అవారి రమేష్, చిలక బాబు, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింత పంటి రామస్వామి నాయకులు చంటి దాసు, బాణాల రవీందర్ రెడ్డి, గొట్టె ప్రభాకర్, గన్నంటి ప్రభాకర్, లాండే దే తిరుపతి. ఎనగంటి శంకర్, సత్యం, మర్రి కృష్ణపట్టిమల రవి, దుమ్ము అంజయ్య, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి జన్మదిన వేడుకలు

వెల్గటూర్ ప్రభాతవార్త ,

వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి ( భారతరత్న) 101 వ జయంతి వేడుకలు గురువారం బిజెపి మండల పార్టీ కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది , ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోపతి జనార్దన్ జిల్లా నాయకులు పారువెల్లి జీవన్ రావు వెంకటగిరి వెంకటేష్ మండల ప్రధాన కార్యదర్శి దుబ్బాక సాగర్ మండల ఉపాధ్యక్షుడు ధనిశెట్టి సత్యనారాయణ కిరణ్ సుమన్ మండల దళిత మోర్చా అధ్యక్షుడు మారపల్లి తిరుపతి తీర్తి నాయకులు ద్యవనపల్లి అశోక్ బిజెపి సీనియర్ నాయకులు సుద్దాల రమేష్ బచ్చల తిరుపతి మంచి కట్ల శేఖర్ అడగట్ల లావణ్య రాజా వేణి లలిత తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన శేఖల్ల సర్పంచ్ ,ఉప సర్పంచ్

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండలం శేఖల్ల గ్రామంలో ఇండిపెండెంట్ సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందిన పర్సా రమేష్ మరియు నార్ల బుచ్చయ్య గురువారం రోజున ధర్మపురి మంత్రి క్యాంప్ కార్యాలయంలో శేఖల్ల గ్రామ అభివృద్ధి కొరకు ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో పార్టీలో చేయడం జరిగింది. మంత్రి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సుభాష్, గ్రామ శాఖ అధ్యక్షులు గాలిపెల్లి వెంకన్న, వార్డ్ మెంబెర్స్ నంది అంజలి, వెంకట్రామ్, పర్స గంగారాం, ఠాగూర్ ప్రశాంత్, అర్జున్, సాయి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య అండర్ 19 క్రికెట్ పోటీలకు సహస్ర రాజ్ ఎంపిక

వెల్గటూర్ (ప్రభాతవార్త) 25



వెల్గటూర్ కు చెందిన దండగుల శ్రీ సహస్ర రాజ్ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరిగే అండర్ 19 జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక అయింది హైదరాబాదులో సిఐ గా ఉన్న దండగుల రవిరాజు సుష్మ దంపతులకు కుమార్తె సహస్ర రాజ్ వరంగల్ పబ్లిక్ స్కూల్లో పదవ తరగతి చదువుతోంది , హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్ 15 , 19 , 23 మహిళల పోటీల్లో సత్తా చాటింది యువజన క్రీడాకారులను ప్రోత్సహించే వై ఎస్ సి ఎల్ అండర్ 16 పోటీల్లో తెలంగాణ జట్టుకు ఎంపికైంది గత సంవత్సరం పాఠశాలల క్రీడా సమైక్య నిర్వహించే అండర్ 17 బాలికల జాతీయ క్రికెట్ పోటీలకు ఎంపికై హర్యానాలో మంచి ప్రతిభ చూపింది , ఇటీవల సంగారెడ్డిలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 బాలికల క్రికెట్ పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టుకు నాయకత్వం వహిస్తూ ఆల్‌రౌండర్ ప్రతిభ కనబరిచింది , ఉత్తమ ప్రతిభ గాను తెలంగాణ అండర్ 19 బాలికల క్రికెట్ జట్టుకు ఎంపికైనట్లు సంగారెడ్డి జిల్లా పాఠశాలల క్రీడా సమైక్య కార్యదర్శి గణపతి ఒక ప్రకటనలో తెలిపారు , వచ్చేనెల 1 నుండి 6 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం శివపురిలో జాతీయ పాఠశాలల క్రీడా సమైక్య ఆధ్వర్యంలో జరిగే 69వ అండర్ 19 బాలికల జాతీయ క్రికెట్ పోటీల్లో తెలంగాణ తరఫున ఆడనున్నట్లు తెలిపారు, ఈమె క్రీడా ప్రతిభతో ఇలాంటి ఎన్నో విజయాలను సాధించాలని స్థానికులు ప్రజా ప్రతినిధులు కొనియాడారు ,

# హుజురాబాద్ డివిజన్ లో ఘనంగా క్రిస్‌మస్ వేడుకలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:
హుజురాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని చర్చిలలో గురువారం క్రిస్‌మస్ వేడుకలు అంగరంగా వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హనుమాన్లపల్లిలో గల చర్చిలో పాస్టర్ జాషువా ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరగగా మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మిలు 30 కిలోల కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా క్రిస్‌మస్ వేడుకలను జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందని, క్రిస్టియన్ సోదరులందరికి గత ప్రభుత్వ పాలనలో అనేక సంక్షేమ పథకాలను అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని, ఏసు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకుంటూ బైబిల్ లోని ప్రతి వాక్యాన్ని పరిశుద్ధాత్మతో పాటించాలని పేర్కొన్నారు.

### -- బేతేస్థా ప్రార్థన మందిరంలో....

క్రిస్‌మస్ వేడుకల సందర్భంగా పాస్టర్ అశోక్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ సోదరి, సోదరిమణులు హజరై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ క్రిస్‌మస్ పండుగ వేడుకను ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు బెత్తస్థా ప్రార్థన మందిరంలో క్రిస్‌మస్ పండుగ వేడుకకు హాజరైన వారిని ఉద్దేశించి ఫోన్‌లో మాట్లాడుతూ సత్యము, ప్రేమతో పాటు యేసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు ప్రయాణించాలని, ఆయన నమ్మిన సిద్ధాంతాల కోసం ప్రతి ఒక్కరు చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### -- హుజురాబాద్ లో...

ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం క్రైస్తవులు క్రిస్మస్ పండుగ వేడుకలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని పలు చర్చిలను అందంగా అలంకరించారు. పండుగను పురస్కరించుకొని పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని వివరించి, పాపాలను పోగొట్టడానికి ఏసుక్రీస్తు చేసిన త్యాగాలను, శాంతి, కరుణ, దయరూపుడైనా యేసు గురించి వివరించారు. ఈ సందర్భంగా పలువురు గీతాలను ఆలపించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని సిఎస్ఐ, అగపే, ఇండియా మిషన్, బిలీవర్స్, కల్వరి తదితర చర్చిలలో పాస్టర్లు జాన్ బాబు, డేనియల్, నవీన్, డేవిడ్ రాజు, దేవదాస్, రాజ్ కుమార్, సారంగం, నెల్సన్, జకారియా పాల్గొని ఏసుక్రీస్తు వాక్యాలను వివరించారు





# ,అమెరికాలో జాప శరత్ కు రెండు పేటెంట్లు:

**AT!!T సంస్థలో పని చేస్తున్న భారతీయ యువకుడికి అరుదైన గౌరవం**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:
కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్‌కు చెందిన జాప శరత్ రెడ్డికి అమెరికాలో రెండు పేటెంట్లు మంజూరయ్యాయి. అమెరికా యునైటెడ్ స్టేట్స్ పేటెంట్ అండ్ ట్రేడ్‌మార్క్ కార్యాలయం ఆయన రూపొందించిన రెండు ఆధునిక సాంకేతిక ఆవిష్కరణలకు ఈ పేటెంట్లను మంజూరు చేసింది. జ్ఞాన గ్రాఫ్ ఆధారంగా పనిచేసే హైబ్రిడ్ ప్రశ్న-సమాధాన వ్యవస్థకు 2024 డిసెంబర్ 10న ఒక పేటెంట్ లభించగా, ఆన్‌లైన్ ప్రవర్తనల ఆధారంగా అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించే విధానానికి 2025 మార్చి 4న మరో పేటెంట్ లభించింది. ఈ పేటెంట్లు ప్రపంచ ప్రఖ్యాత టెలికాం సంస్థ ఏటీ అండ్ టీ (తిగి!!గి) తరఫున నమోదు కావడం విశేషం. అలుగునూర్‌కు చెందిన యువకుడు అంతర్జాతీయ స్థాయిలో సాధించిన ఈ విజయం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.



# శాంతి,ప్రేమల ప్రతీక క్రిస్మస్

**టీఆర్పి రాష్ట్ర కార్యదర్శి,**

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ ఆకుల హన్మండ్లు.**

మెట్ పల్లి కల్చరల్,ప్రభాతవార్త:
శాంతి,ప్రేమల ప్రతీక క్రిస్మస్ పండుగ అని,యేసుక్రీస్తు జన్మించిన పవిత్ర దినమైన క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ అకుల హన్మండ్లు గురువారం ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీస్తు బోధించిన ప్రేమ, సహనం,త్యాగనిరతి నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. తెలంగాణ ప్రజలందరి జీవితాల్లో ఈ క్రిస్మస్ వెలుగులు నింపాలని అన్నారు. ఈ పండుగ రాష్ట్రంలో మతసామరస్యాన్ని మరింత పటిష్టం చేయాలి అని హన్మండ్లు ఆకాంక్షి ంచారు.

# ఇంటింటా అయ్యప్ప... ఊరంతా అయ్యప్ప...


### -- పంబ ఆరట్టుతో... ప్రణమిల్లిన జమ్మికుంట

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:
ఉత్తర తెలంగాణ ప్రాంతంలో అపర శబరిమలైగా 27 వసంతాలుగా వీరజిల్లుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజా ముగింపు ఉత్సవాలలో భాగంగా గురువారం అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ కమిటి పాలకవర్గ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, ఆలయ ప్రధానతంత్రి గొడవర్తి శ్రీనివాస శర్మ, మేల్ తంత్రి ప్రేమ్‌శర్మల ఆధ్వర్యంలో """" పంబ ఆరట్టు మహోత్సవాన్ని " కన్నులపండువగా నిర్వహించారు. ఆలయంలోని స్వర్ణరథాన్ని సప్తవర్ణాల పుష్పాలతో దేదివ్యమానంగా అలంకరించారు. ఆలయంలోని ఉత్సవమూర్తిని సర్వంగా సుందరంగా అలంకరించి కేరళ సాంప్రదాయ మేళాతాళాలలో రథం పై అధిష్టించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభం కాగా ఈ ప్రత్యేక కార్యాక్రమానికి జమ్మికుంట పట్టణ ప్రముఖ వ్యాపారులు బచ్చు వీరలింగం, ముక్క శివ కుమార్, వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటి చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా, వికాస తరంగణి బాధ్యులు జి. ప్రభాకర్ రావు, ముక్క నారాయణ, మురికి మహేందర్, జిగురు సదానందం, తిరుపతిలు హజరుకాగా పంబ ఆరట్టు రథయాత్ర జమ్మికుంట అయ్యప్ప ఆలయం నుండి బయలుదేరి అంబేద్కర్ చౌక్, సిటీ కేబుల్ చౌరస్తా, ఆర్టీసి బస్టాండ్, గాంధీ చౌక్, ఆబాది జమ్మికుంట చౌరస్తా, ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం మీదుగా శ్రీ వెంకటేశ్వర ఆలయానికి సుమారు పట్టణంలో 8 గంటల పాటు రథయాత్ర మేళాతాళాలు, మంగళవాయిద్యాలు, చిన్నారుల భరతనాట్యాల మధ్య ఊరేగింపు కొనసాగింది. "ఇంటింటా అయ్యప్ప... ఊరంతా అయ్యప్ప" అనే నినాదాలతో స్వామివారి భజన పాటలతో అయ్యప్ప గురుస్వాములు, వందలాది మంది మాలలు ధరించిన స్వాములు నృత్యాలు చేస్తూ కొనసాగిన రథోత్సవానికి పట్టణంలో మహిళలు మరియు పురుషులు ప్రతి ఇంటి నుండి బిందేడు.. బిందేడు మంచినీళ్ళు తీసుకోని వచ్చి రథానికి అడ్డంగా ఆరాగిస్తూ మంగళహారతులతో అయ్యప్ప స్వామి స్వర్ణరథానికి స్వాగతం పలికారు. స్వామియే... శరణమయ్యప్ప.... అన్న శరణుగోషాతో... జమ్మికుంట దిక్కులు బిక్కటిల్లిపోయాయి. మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న అయ్యప్ప స్వామి రథం... రథం పై నుండి అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ఆలయ కమిటి చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, ఆలయ పూజారి శ్రీనివాస శర్మలు వెంకటేశ్వర స్వామి ఆలయంలోకి తీసుకెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇప్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని పుష్కరిణిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి సింహాసనం పై అయ్యప్ప స్వామి విగ్రహానికి 18 సార్లు మాలలు ధరించిన గురుస్వాముల చేత 18 రకాల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం హారతులు ఇచ్చి స్వామివారికి ఆకాశపుష్పవర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ గురుస్వాములు మామిడాల మనోహార్ గురుస్వామి, అయిత శివ ప్రసాద్ గురుస్వామి, ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, ఎం. ప్రదీప్ గురుస్వామి, దండ ఎల్లారెడ్డి గురుస్వామి, ముష్కె వీరారాజు గురుస్వామి, ఒగ్గు రమేష్ గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, సామల ప్రతాప్ రెడ్డి గురుస్వామి, సామల సంజీవ్ రెడ్డి గురుస్వామి, అడువాల శ్రీధర్ గురుస్వామి, సహారా శ్రీనివాస్ గురుస్వామి, జగదీశ్వర్ గురుస్వామి, మయూర శ్రీనివాస్ గురుస్వామి, వొల్లాల దామోదర్ గురుస్వామి, మురళి గురుస్వామి, సిహెచ్. వెంకట్ రెడ్డి గురుస్వామిలతో పాటు వందలాది మహిళలు, పిల్లలు, మాలలు ధరించిన అయ్యప్ప స్వాములు పంబ ఆరట్టు ఉత్సవంలో పాల్గొన్న అనంతరం మహా అన్నదానాన్ని నిర్వహించారు. మండల పూజా మహోత్సవాలు నేడు 26వ తేది శుక్రవారంతో ఆలయంలో ముగుస్తున్నట్లు ముగింపు పడిపూజా మహోత్సవానికి అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని జయేందర్ గురుస్వామి భక్తులకు విజ్ఞప్తి చేశారు.









# అటల్ జీ స్ఫూర్తితో దేశం కోసం పనిచేయాలి

జూలపల్లి,ప్రభాతవార్త:

భారతరత్న,మాజీ ప్రధాని,పూర్వ బీజేపీ జాతీయ అధ్యక్షులు అటల్ బిహారీ వాజపేయి స్ఫూర్తితో దేశం కోసం పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ అన్నారు. జూలపల్లి మండల కేంద్రంలో గురువారం బీజేవైఎం జిల్లా నాయకులు మల్లెత్తుల అంజి యాదవ్ ఆధ్వర్యంలో వాజపేయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రదీప్ కుమార్ వాజపేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్ర భాగాన నిలబెట్టేందుకు ఎన్నో



పథకాలు తీసుకొచ్చారని అంత్యోదయ సిద్ధాంతాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారని వాజపేయి చేసిన సేవలను కొనియాడారు.నదుల అనుసంధానం,గ్రామీణ రోడ్లు,దేశ సరిహద్దుల వంటి కీలక అంశాల్లో కార్యదక్షతతో కూడిన రాజనీతిజ్ఞతను ప్రదర్శించారని పేర్కొన్నారు.వారు అందించిన స్ఫూర్తితో నరేంద్ర మోడీ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని,ఆ క్రమంలో మనమంతా వారు చూపిన మార్గంలో నడిచి రాబోయే రోజుల్లో తెలంగాణలో కమల వికాసానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు మల్లెత్తుల ఆంజనేయులు,నాగుల అన్వేష్,పొన్నం సంతోష్,బీజేపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఒగ్గు మల్లేశం,గుంటి శంకర్,గడ్డం మల్లారెడ్డి,వేంసాని కొమురయ్య,గడ్డం తిరుపతి రెడ్డి, బోడిగే లక్ష్మణ్ గౌడ్,గొల్లపల్లి రాంరెడ్డి,కూసుకుంట్ల వెంకట్ రెడ్డి, మేరుగు కనకయ్య,కంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించే స్థాయికి ప్రభుత్వ ఆసుపత్రులు

**దంత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జిల్లా ఆసుపత్రిలో దంత వైద్య చికిత్స చేయించుకున్న జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

దంతాలను పీకే స్థాయి నుంచి ఇప్పుడు దంతాలను కాపాడే సూపర్ స్పెషాలిటీ దంత వైద్య సేవలు నిర్వహించే స్థాయికి ప్రభుత్వ ఆసుపత్రులు ఎదిగాయని, ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న దంత వైద్య సేవలను అవసరమైన ప్రజలు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. దంత సమస్యలతో కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్న జిల్లా కలెక్టర్



కోయ శ్రీ హర్ష గురువారం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ శస్త్ర చికిత్స (రూట్ కెనాల్) చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గత కొంతకాలంగా పంటి నొప్పితో బాధపడుతున్నానని, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న దంత వైద్య నిపుణుల సూచన మేరకు నేడు తనకు రూట్ కేనాల్ ట్రీట్మెంట్ విజయవంతంగా జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ గా తాను, స్థానిక ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధుల నిరంతర పర్యవేక్షణ కారణంగా ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. వివిధ విభాగాల్లో క్లిష్టమైన ఆపరేషన్లు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహిస్తున్నారని, రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఆసుపత్రిగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, జిల్లా ప్రజల సైతం ఆస్పత్రి అందించే విస్తృతమైన వైద్య సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ రూట్ కెనాల్ శస్త్ర చికిత్సలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సత్య అన్వేష్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సుష్మితరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర రోబోటిక్స్ ఛాంపియన్ షిప్‌లో గీతాంజలి విద్యార్థులకు ఫస్ట్ ప్రైజ్

**విద్యార్థులను అభినందించిన మంత్రి శ్రీధర్‌బాబు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక రాష్ట్రస్థాయి రోబోటిక్స్ పోటీల్లో గీతాంజలి హైస్కూల్ విద్యార్థులు ఫస్ట్ ప్రైజ్ సాధించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబును విద్యార్థులు కలవగా వారి విజయం పట్ల హర్షం వ్యక్తం చేసి, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి



మాట్లాడుతూ తెలంగాణ భవిష్యత్తును ముందుకు నడిపించే నవీన ఆలోచనలకు ఈ విద్యార్థులు ప్రతిరూపమన్నారు. రాష్ట్రం ఎస్‌టీఈఎం విద్యపై పెట్టుబడి పెడుతున్నదానికి ఈ విజయం నిదర్శనం అన్నారు. ఈ విజయం కేవలం ఒక ట్రోఫీతో పరిమితం కాకుండా, జాతీయస్థాయి రోబోటిక్స్ పోటీలలో సైతం సత్తాచాటాలన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్న మీ ప్రతిభ అమోఘమని.. ఇలాంటి మరెన్నో విజయాలు సాధించి రాష్ట్రానికి పేరు తీసుకరావాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రేపాల రజిత, అకాడమిక్ హెడ్ రేపాల రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# రత్నాపూర్‌లో క్రిస్మస్ వేడుకలు



రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ రాంనగర్ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. కల్వరి సువార్త సంఘం చర్చిలో పాస్టర్ రవి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, వార్డు సభ్యులు పున్నం మనితేజను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చర్చి మెంబర్లు జి.ప్రభాకర్, అట్టే జోసెఫ్, కొండ్ర నవీన్, సదానందం తదితరులు పాల్గొన్నారు. 8వ కాలనీలో రియర్ సభ్యులు స్థానిక లద్నాపూర్ ఫ్లాట్స్ నివాసి ఎక్కడి స్వరూపనరసయ్యలు చర్చిలో ప్రార్థనలు చేశారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు వార్డు సభ్యులను బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మణి తేజలను ఘనంగా సన్మానించారు.

# రామగిరిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



రామగిరి, ప్రభాతవార్త:

యేసు క్రీస్తు జననం సందర్భంగా రామగిరి మండలంలోని కల్వచర్ల, బేగంపేట, ఆదివారం పేట, సుందిళ్ల, రత్నాపూర్, పన్నూరు, సెంటనరి కాలనీ, ముస్త్యాల గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చిల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని ముస్తాల గ్రామంలోని చర్చిలో గ్రామ సర్పంచ్ సుంకరి మహేందర్, ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణ, వార్డు మెంబర్లు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ డానియల్ ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం వారిని శాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మహేందర్ మాట్లాడుతూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వార్డ్ మెంబర్లు విజయ్, సందీప్, శారద, శ్రీనివాస్, నరసయ్య, కనకతార తదితరులున్నారు.

# ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు



గోదావరిఖని ,ప్రభాతవార్త:

గోదావరిఖనిలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి కార్మికులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, త్యాగం, మానవ సేవ సందేశం సమాజానికి మార్గదర్శక మని పేర్కొన్నారు. మతాల మధ్య సోదరభావం, శాంతి, సమానత్వం పెంపొందించడమే లక్ష్యంగా ఐఎన్‌టీయూసీ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, వైస్ ప్రెసిడెంట్ సదానందం, జనరల్ సెక్రటరీ లక్ష్మీపతి గౌడ్, వడ్డేపల్లి దాస్, ఆరేపల్లి శ్రీనివాస్, గడ్డం కృష్ణ, జీవన్ జోయెల్, గడ్డం వెంకటేశ్వర్లు, లత తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కార్మికులు, కార్యకర్తలు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మంత్రి



రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలం లద్నాపూర్‌కు చెందిన అడ్డూరి సునీత ప్రవీణ్ కుమార్ దంపతుల కూతుళ్లు శ్రీనిధి, శ్రీవిద్య జన్మదిన సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బుధవారం రాత్రి వారికి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సమక్షంలో వారు జన్మదిన కేక్ కట్ చేయగా, మంత్రి వారికి శుభాకాంక్షలు తెలిపి, ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. మంత్రి వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు బాపన్న, సర్పంచ్ వనం రామచందర్ రావు, ఏల్లే రామ్మూర్తి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఖండే పోషం, గొర్రె నరేష్ యాదవ్, మైనార్టీ నాయకుడు చాంద్ పాషా తదితరులు ఉన్నారు.

# ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకుంట.



ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో ఇటీవల మరణించిన ఇందుర్తి రాయమల్లు కుటుంబ సభ్యులను పరామర్శించి స్వయంగా మరణ ధృవీకరణ పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన ఓదెల గ్రామ సర్పంచ్ డాక్టర్ కె సతీష్ ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ గ్రామంలో చనిపోయిన కుటుంబాలు బాధలో ఉంటారని తామే స్వయంగా ఇకనుండి ఆ కుటుంబాలకు ఇంటికి వెళ్ళి మరణ ధృవీకరణ పత్రం అందజేస్తామని అదేవిధంగా ప్రతి నిరుపేద కుటుంబానికి 2 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్ ,వార్డు సభ్యులు రాపెల్లి రాజయ్య తోపాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కులను దెబ్బ తీసేలా రాష్ట్ర ప్రభుత్వ తాజా నిబంధనలు

**అక్రిడిటేషన్ గుర్తింపు కార్డు మాత్రమే కాదు**
**స్వేచ్ఛ, భద్రత, వృత్తి గౌరవానికి గుర్తింపు**
**ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252ను**
**సవరించి జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్**
**కార్డులు జారీ చేయాలి**
**తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్**
**అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్**



పెద్దపల్లి, ప్రభాతవార్త:

జర్నలిస్టుల హక్కులను దెబ్బ తీసేలా రాష్ట్ర ప్రభుత్వం అక్రిడిటేషన్‌పై తీసుకు వచ్చిన కొత్త నిబంధనలున్నాయని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ పేర్కొన్నారు. తాజా మార్గ దర్శకాల ప్రకారం కనీసం 10 సంవత్సరాల జర్నలిజం అనుభవం, నిర్దిష్ట జీత భత్యాలు, సంస్థ రిజిస్ట్రేషన్ పత్రాలు ఒకే మీడియా సంస్థలో నిరంతర సేవల ఆధారాలు వంటి షరతులు విధించడం ద్వారా కార్పొరేట్ మీడియా సంస్థల్లో పని చేసే కొద్ది మందికే అక్రిడిటేషన్ పరిమితం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులను రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులుగా విభజించడం సరికాదన్నారు. మీడియా రంగంలో రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు ఇద్దరూ వర్కింగ్ జర్నలిస్టుల కిందికే వస్తారని తెలిపారు. అలాంటి వారిని విభజించడం సమంజసం కాదన్నారు. ఒకరిని ఎక్కువగా, మరొకరిని తక్కువగా చూసేలా మీడియా అకాడమీ, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం తగదని ప్రశ్నించారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వబోమని, మీడియా కార్డుల పేరుతో కొత్త కార్డులు జారీ చేస్తామని చెప్పడం సరికాదన్నారు. పోరాడి సాధించుకున్న అక్రిడిటేషన్ హక్కును హరించడం తగదన్నారు. ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు, భవిష్యత్తులో ప్రభుత్వం ఇవ్వాలనుకుంటున్న ఇండ్ల స్థలాల కేటాయింపుల విషయంలో స్క్రీనింగ్ చేసేందుకే ఈ విభజన అన్న అనుమానాలు జర్నలిస్టుల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెంబర్ 252ను సవరించి, డెస్క్‌ల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకూ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. అలాగే డెస్క్ జర్నలిస్టులకు బస్ పాస్‌ల అంశంపై సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్, రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మారుతి సాగర్ పిలుపు మేరకు జర్నలిస్టుల హక్కుల కోసం ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రెస్ అకాడమీ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఓ 252ను సవరించి జర్నలిస్టుల హక్కులను కాపాడాలని, లేనిపక్షంలో జిల్లా, మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జర్నలిస్టులంతా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ అభ్యర్థుల విజయంలో టీడిపి ఓట్లే కీలకం

## సన్మాన సభలో తల్లాడ సర్పంచ్ నాగేశ్వరరావు స్పష్టం

తల్లాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త



పంచాయితీ ఎన్నికల్లో తల్లాడ మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయంలో టిడిపి పాత్రే కీలకమని తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు అన్నారు. గురువారం టిడిపి నాయకులు కొమ్మినేని రామయ్య కుటుంబ సభ్యులు తల్లాడ పాలకవర్గానికి అన్నారుగూడెం, అంజనాపురం, మద్దునూరు గ్రామాల్లో టిడిపి నుండి విజయం సాధించిన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తల్లాడ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో టిడిపి ఉన్న చోట బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వడం ద్వారానే మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారని, భవిష్యత్తులో కూడా టీడిపి, బీఆర్ఎస్ పార్టీలు అన్నదమ్ముల బంధంలా కృషి చేసి ఎలాంటి ద్వేషజాలకు వెళ్ళకుండా రాబోయే ఎన్నికల్లో కూడా మంచి అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ఇవ్వడం ద్వారా అభివృద్ధిలో కీలకంగా మారాలని కోరారు. తల్లాడ మేజర్ పంచాయితీ విషయంలో టిడిపి పూర్తి సహకారం వల్లే గెలవడం జరిగిందని, ఓటర్ల ఆలోచన మేరకు గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని వార్డు సభ్యులు కూడా పూర్తి సహకారం అందించాలని, తనను సన్మానించిన కొమ్మినేని రామయ్య కుటుంబానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజనాపురం సర్పంచ్ కేతినేని చలపతిరావు, తల్లాడ, అన్నారుగూడెం ఉప సర్పంచ్‌లు, కర్నాటి లక్ష్మారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, దూపాటి భద్రరాజు, కూచిపూడి వెంకటేశ్వర్లు, సరికొండ శ్రీనివాసరాజు, మొక్కా కృష్ణార్జున్, రావూరి రవిప్రసాద్, కొమ్మినేని రాము, నారపోగు ప్రసాద్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణి




తల్లాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ మాజీ చైర్మన్ పులబాల వెంకటేశ్వరరావు మాతృమూర్తి జ్ఞాపకార్థం 18 మంది నిరుపేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తల్లి స్మారకార్థం పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో దారా శ్రీనివాసరావు, కర్నాటి లక్ష్మారెడ్డి, బెల్లంకొండ ఆంజనేయులు, నంబూరి కనకదుర్గా ప్రసాద్, దారా విష్ణుమోహన్‌రావు, అనుమోలు సర్వేశ్వరరావు, దగ్గుల ప్రభాకరరెడినడ, దొబ్బల శ్రీనివాసరావు, గుంటుపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు

తల్లాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త

తల్లాడ మండలంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని క్రిస్టియన్ సోదరులు పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా ఆయా పార్టీల నాయకులు చర్చిలకు వెళ్ళి ప్రార్ధనల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులుగా మధుకర్



జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండలం చీమల పేట గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ తొంటి మధుకర్ ఏకగ్రీవంగా ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులుగా ఎన్నికయ్యారని తెలిపారు. ఇందుకు సహకరించిన తోటి ఉపసర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి ధేయంగా పనిచేస్తానని తెలిపారు.

## పోగొట్టుకున్న ఫోన్ ని బాధితునికి అప్పగించిన పోలీసులు

జూలపల్లి, ప్రభాతవార్త:




జూలపల్లి స్టేషన్ జూలపల్లి గ్రామానికి చెందిన మారం అశోక్ అనే వ్యక్తి ఫోన్ పోగొట్టుకోవడం తో జూలపల్లి పోలీసు వారికి కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి గురువారం రోజున జూలపల్లి పోలీసు వారు బాధితునికి ఫోన్ ని అందజేయనైనది. ఈ సందర్భంగా జూలపల్లి పోలీసు వారు మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని సూచించనైనది. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్, అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి

## సర్పంచ్‌కు సన్మానం



తల్లాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని చర్చిలో సర్పంచ్ కోడూరి ఉమాదేవిని సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ క్రిస్టియన్ సోదరులకు క్రిస్టమస్ స్వీట్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోడూరి వీరకృష్ణ, తోటపల్లి నాగలక్ష్మి, కోడూరి దుర్గారావు, బొగ్గుల కృష్ణకుమారి, ఇలాసాగరపు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి పాటుపడండి

తల్లాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త



గ్రామంపై ఉన్న మమకారమో, ప్రజాప్రతినిధులపై ఉన్న అభిమానమో తెలియదు కాని, ఆంధ్రాలో వ్యాపారాలు చేసే తిగుళ్ళ కేశవులు, షేక్ జానీలు ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకరరావు, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనును సన్మానించి కేక్ కట్ చేసి తినిపించారు. అన్నారుగూడెంకు చెందిన తిగుళ్ళ కేశవులు, షేక్ జానీ కుటుంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా, తిరువూరులో వ్యాపారాలు చేస్తూ స్థిరపడ్డారు. అయితే వారు ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులను సన్మానం చేసి, వారిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. గ్రామాభివృద్ధి కోసం పాటుపడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డా చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, లక్ష్మణ్, కేశవులు పాల్గొన్నారు.